జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :110 పేజీలు 8 వెల : 5 బుధవారం 21 జనవరి 2026







## పోలవరంలో విదేశీ ప్రతినిధి బృందంద

**రెండోరోజు పలు ప్రాంతాల పరిశీలన**

ఏలూరు: పోలవరం ప్రాజెక్ట్ లో విదేశీ నిపుణు ల బృందం రెండో రోజు పర్యటన మంగళ వారం కొనసాగింది. విదేశీ నిపుణులు సీన్ హించిబెగ్రర్ , డేవిడ్ బి పాల్ , జియాన్ ఫ్రాంకో డి సీకోలతో పాటు కేంద్ర జల వనరుల శాఖలోని వివిధ విభాగాల సీనియర్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. రెండో రోజు మధ్యాహ్నం వీరు మెయిన్ డాం గ్యాప్ 2 ఇసుక రీచ్, మెటీరియల్ లభ్యత మొదలైన వాటిని పరిశీలిస్తారు .అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులతో సమావేశమై తోలి రోజు ఫీల్డ్ లో తమ దృష్టికి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వర రావు, ఈ ఎన్ సి కె నరసింహమూర్తి, పోలవరం ప్రాజెక్ట్ ఎస్ ఈ ఆర్ రామచంద్ర రావు, ఎం ఈ ఐ ఎల్ జనరల్ మేనేజర్ ఏ గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి, తదితరులు అంతర్జాతీయ నిపుణుల బృందంతో పాటు కేంద్ర జలవనరుల శాఖ అధికారులకు వివరాలు అందించారు. వారి వివరాలతోపాటు తాము ఫీల్డ్లో సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించుకొని సందేహాలు తీర్చుకున్నారు. ఈ బృందంలో కేంద్ర ప్రభుత్వ అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి , మనీష్ రాథోర్, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, సిఎస్ అధికారులు మనీష్ గుప్తా , రవి అగర్వాల్ , సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రతినిధి వి ఎస్ రామారావు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, డైరెక్టర్ కె శంకర్, ఎన్ ఐ ఆర్ ఎం డైరెక్టర్ అజయ్ కుమార్



2లో..

## ఏపిలో లక్షకోట్ల ప్రాజెక్ట్

ముందుకు వచ్చిన ఆర్ఎంజెడ్ సంస్థ

మంత్రి లోకేశ్ సమక్షంలో చర్చలు



**పలు సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు**

**క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ పై ఐబీఎం సీఈవోతో చర్చ**

**మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు**

**యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ**

# పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు కృషి

అమరావతి: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు బిజీగా ఉన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొన్నారు. దావోస్‌లో చంద్రబాబు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. గతంలో తనతో ఉన్న ఉన్న పరిచయాలతో ఆయన పలు కంపెనీల ప్రతినిధులతో వెంటవెంటనే చర్చలు మొదలు పెట్టారు. పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సంస్థల అధినేతలతో భేటీ వరుస భేటీలు అయ్యారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఐబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలం గా స్పందించారు. కృత్రిమ మేధ (ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు. ఇకపోతే యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొన్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇకపోతే వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పారిశ్రామికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య బ్రేక్ ఫాస్ట్ సెషన్ నిర్వహించింది. ఈ సెషన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఎవో, కాగ్నిజెంట్ సీఈవో రవీకుమార్ సహా పలు విదేశీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి-ఏపీ సానుకూలతలపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇంధనం, డిజిటల్ ఇన్‌ఫ్రాలో పెట్టుబడులపై నెలకొన్న అవకాశాలపై చర్చ చేపట్టారు. లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులకు సంబంధించి అవకాశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు, విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో సాధించిన పెట్టుబడులను సీఎం వివరించారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ అంశాలపై దృష్టిపెట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తల దగ్గరకు స్వయంగా వెళ్లిన సీఎం చంద్రబాబు.. వారిని ఆత్మీయంగా పలకరించారు.

## రాష్ట్రంలో 50శాతం పచ్చదనం



2లో..

తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్ప నీటిని తట్టుకునే మొక్కల పెంపకం నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సన్నద్ధం కావాలి అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులతో పవన్ కళ్యాణ్ సమీక్ష

**రాష్ట్ర భూ భాగంలో 2047 నాటికి 50 శాతం గ్రీనరీ**

**ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు**

**గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్షాలకు ప్రాధాన్యం**

## సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా

**దానిని ఎటిఎంలా వాడుకున్న రెండు పార్టీలు**

**నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు**

**ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ చేయించాలి**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్**



2లో..

## చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

**ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం**



హైదరాబాద్: వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

## భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

**బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా**

**పార్టీ కార్యాయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ**

**హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ**

**సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం**

**వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం**

**నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం**

'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోడీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు.



2లో..

## సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం



2లో..

**సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం**

**ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు**

**సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర**

**దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

## యూరియా యాప్ పై కేంద్రం ప్రశంసలు



2లో..

**ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు**

**సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా రైతులను ప్రోత్సహించాలి**

**ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్**

**అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశం**

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు.

# ఏపీజేఎఫ్ సి.బెలగల్ మండలంనూతన కమిటీ ఎన్నిక.

## హాజరైన రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు.

## హాజరైన మండల స్థాయి అధికారులు

**ఉదయం న్యూస్ జనవరి 20**



మండలంలోని మహిళా భవన్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం యూనియన్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మండల కమిటీ సమావేశానికి ఏపీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా జిల్లా అక్రిటేషన్ కమిటీ మెంబర్ కే హరినాథరెడ్డి ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి రామకృష్ణ, ఏపీ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే మధు సుధాకర్ ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ ఎన్ ప్రసాద్ ఏపీ జె ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సి. సుదర్శన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మధు సుధాకర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఉన్న విలేకరులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గూర్చి మరియు విలేకరుల పట్ల నాయకులు గాని అధికారులు గాని అనుసరిస్తున్న విధానాలను పలు సందర్భాల్లో విలేకరులకు జరుగుతున్న అవమానాలను గూర్చి మాట్లాడుతూపలు సూచనలు చేశారు. అలాగే విలేకరులు ప్రతి గ్రామం నుండి వార్తల ను సేకరించి ఆ వార్తలను ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ పనిచేయడమే విలేకరి యొక్క విధి. ముఖ్యంగా ప్రజా సమస్యలను ముందుకు తీసుకోవడం అలాగే రాసినటువంటి వార్తలు వలన విలేఖరికి వచ్చే ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. ఇ న్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న విలేకరులకు ప్రభుత్వాలుసరైన ఆదరణ భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. దీనంతటికీ ముఖ్య కారణం జర్న లిస్టుల యూనియన్లు సరిగ్గా పనిచేయకపోవడమే ఒక కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా సి. బెలగల్ మండలంలో గత 15 సంవత్సరముల నుండి ఇంతవరకు ఏ జర్నలిస్టు యూనియన్ కమిటీలు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం. ఈరోజు ఏపీజేఎఫ్ మండల కమిటీ ఏర్పాటు అవడం మంచి శుభ సూచకం. ఇందులో గమనించవలసిన విషయం ఏమిటంటే ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ కేవలం అక్రిడేషన్ కార్డు ఉన్నవాళ్లు మాత్రమే జర్నలిస్ట్ అని తప్పుడు సంకేతం ప్రజలలోకి తీసుకెళుతున్నారు కానీ జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ప్రామాణికం కాదని అక్రిడేషన్ కార్డు కేవలం బస్సు పాసులకు మాత్రమే ఉపయోగపడుతుందని దానివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఒక యాజమాన్య సంస్థ (పత్రిక సంస్థ) ఐడి కార్డు ఉన్నవారు అందరూ జర్నలిస్టులే అని తెలిపారు. కొందరు అవకాశవాదులు అక్రిడేషన్ కార్డును అడ్డుపెట్టుకొని మిగతావాళ్లు విలేకరులు కాదు అని తప్పుడు సమాచారం ప్రజలకు చేర వేరుస్తున్నారన్నారు. అలాగే డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి మాట్లాడుతూ సిబెలగల మండల జర్నలిస్టులో అధికారులతో సఖ్యతగా మెలుగుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుకు సాగుతున్నారని ఆయా గ్రామాలలో ఉండే ప్రజాసమస్యలను వార్తల రూపంలో అధికారుల దృష్టికి తీ స ు కొ ు పో వ డ ం లో ముందుంటారనికొనియాడారు. ఏపీజేఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్థానిక ఎస్సై యు వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ మీడియా మిత్రులు వార్తలను తీసుకున్న తర్వాతే వార్తలను రాయాలని నిజాలను నిక్కచ్చిగా వార్తల రూపంలో ప్రజలకు తెలియజేయాలని నూతన కమిటీ సభ్యులకు తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల లోపాలను గుర్తించి ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ ముందుకు సాగాలని రాబోయే రోజుల్లో ఏపీజేఎఫ్ మండల కమిటీ మరింత ముందుకు సాగే మండలంలో పనిచేయుచున్న విలేకరులందరూ ఐక్యంగా ఉంటూ విజయ తీరాలని అందుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఏపీజేఎఫ్ మండల కమిటీ జర్నలిస్టులకు సన్మానం చేశారు. ఏపీజేఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా పి నాగరత్నం, అధ్యక్షుడిగా ఎం . వెంకప్ప ఉపాధ్యక్షుడిగా మల్లె పోగుయువరాజు ఏ అశోక్ కుమార్ ఏపీజేఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా బండారి బడే సావు ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ సెక్రెటరీ ఎస్ మాణిక్యం సి.రంగన్న కోశాధికారి యు నర్సింహులు సహాయకార దర్శి ఎం మహేష్ పి దస్తగిరి యు మదిలేటి ఎస్ జాను నూతన కమిటీకి పూలమాలలు వేసి దు శ్యాలు వాళ్ళతో సత్కరించారు.

## యువత మేలుకో - చెడు అలవాట్ల జోలికి వెళ్లొద్దు : ఆత్మకూర్ టౌన్ సీఐ మహేశ్వర్ రెడ్డి గారు

**ఆత్మకూరు ఉదయం న్యూస్**




విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణగా మెలిగి ఉండాలని చెడు అలవాట్ల జోలికి వెళ్ళొద్దని ఆత్మకూర్ పట్టణ సీఐ మహేశ్వర్ రెడ్డి గారు తెలిపారు.ఈ సందర్భంగా ఒంగోలు గౌతమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులకు చెడు వ్యసనాల వల్ల కలిగే నష్టం గురించి వివరించారు. విద్యార్థులు మంచి స్నేహాన్ని తప్ప చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి తల్లితండ్రులు తమ పిల్లలను ఉన్నతస్థాయి లో చూడాలని చదివిస్తారని మీరందరూ బాగా చదువుకొని తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని విజ్ఞప్తి చేశారు. గుట్కా,సిగరెట్, మొబైల్ ఎక్కువగా వాడటం చేయరాదని, చిన్న పిల్లలు మోటార్ సైకిల్ నడపడం చెయ్యరాదని తెలిపారు. ప్రతిఒక్క విద్యార్థి ప్రతిరోజు తన చదువు తన స్కూల్ అయిపోయిన తర్వాత ఆత్మకూర్ స్టేడియం లో క్రీడలు నేర్చుకోవాలని క్రీడలు ఆడడం వల్ల ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.యువత మంచిగా చదువుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న,ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా,ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ ట్రేజరర్ నాగూర్ ఖాన్, మరియు కళాశాల ఉపాధ్యాయులు సలీం,జయకృష్ణ,జావీద్, జబ్బార్,రాజేష్,అన్ని సెక్షన్ ల ఉపాధ్యాయులు మరియు స్పోర్ట్స్ సభ్యులు పాల్గొన్నారు

## గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ-నారీ సి ఆర్ పి,లకు శిక్షణ కార్యక్రమం.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



మండల కేంద్రంలోని రుద్రమదేవి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సెర్ఫ్ ) పంచాయతీ రాజ్ మరియు గ్రామాభివృద్ధి శాఖ నిర్మాణ సారథ్యంలో ఈ-నారీ సి ఆర్ పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వెలుగు ఏపిఎం వసంత తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణలో డ్వాక్రా మహిళలకు మరో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ-నారీ పేరుతో కొంతమందిని నియమించడానికి వివిధ అంశాలపై డ్వాక్రా మహిళ సంఘాల లోని సభ్యులకు నేడు వెలుగు సిసి లు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళా సంఘాల లోనే ఈ అర్హత లు కలిగి వారికి వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి 10వ తరగతి ఉత్తీర్ణురాలై ఆండ్రాయిడ్ ఫోను కలిగి ఉపయోగించడం వచ్చి ఉండాలి. ఈ అర్హతలు కలిగిన వారిని పొదుపు సంఘాల సభ్యులు అంగీకరించిన అనంతరం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మన డబ్బులు మన లెక్కలు అనే యాప్ లో పొదుపు సంఘాల కు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు పలు అంశాలను ఈ -నారీ సి ఆర్ పి లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ అనంతరం వీరిని గ్రామైక్య సంఘం లోని 10 పొదుపు సంఘాల కు ఒక ఈ- నారిని ఎన్నుకొని ఈ పొదుపు సంఘాల కు సంబంధించిన వివరాలను సభ్యులకు మరియు లీడర్ కు అందజేయాల్సిన బాధ్యత ఈ- నారి సిఆర్ పి లకు మాత్రమే ఉంటుందన్నారు. డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు ఆర్థికంగా అండగా ఉండటంతో పాటు డబ్బును పొదుపు చేసుకునే లా ప్రత్యామ్నాయ ఆదాయాలను మరియు వనరులను కల్పించడం కోసమే ఈ -నారి సి ఆర్ పి లను ఎన్నుకొని జనవరి20,21,22 తేదీలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం దీనిముఖ్య ఉద్దేశమని వెలుగు ఏపిఎం వసంతపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి పి నిర్మల, వెలుగు సీసీలు హరి, జైపాల్,అజీరయ్య, రాధా రాణి, మస్తానమ్మ, వివో ఏలు మరియు ఈ -నారి సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## నూనె గింజల సాగు ప్రోత్సాహం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని మల్లెవేముల గ్రామ రైతులకు మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారు మరియు జిల్లా ఏరువాక కేంద్రం, కర్నూలు సంబంధించి ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ పి.సుజాత గారు మరియు శాస్త్రవేత్త సతీష్ కుమార్ గారు వారి ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా 6 మంది రైతులకు నువ్వుల విత్తనాలు సబ్సిడీ క్రింద పంపిణీ చేయడం జరిగింది. నూనె గింజల సాగు ప్రోత్సాహం కొరకు నువ్వుల పంటలో దిగబడి పెంచాలని లక్ష్యంతో అనకాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం నుండి నూతన నల్ల నువ్వుల రకంగావీ-66 రకం ను రైతులకు అందించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో నూనె గింజల పంటలు చాలా తక్కువగా సాగులో ఉన్నాయని అందుకు ప్రోత్సాహకంగా ఏరువాక కేంద్రం ద్వారా రైతులలో అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు సాధించే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో చిన్న పిల్లలకు దుప్పట్లు పంపిణీ

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈరోజు ఆళ్లగడ్డలో బాలసదనం అనాధాశ్రమంలో చిన్న పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది పంపిణీ చేసిన దాత చాగలమర్రిలో చిన్న వంగలి గ్రామ వాస్తవ్యులు మా మా స్నేహితుడు చంద్రబాబు రెడ్డి గారు మరియు వారి కుమార్తె సాఫ్ట్వేర్ అయినటువంటి చైతన్య గారు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు జై భాస్కర్ యాదవ్ చంద్రబాబు రెడ్డి గారు అనిల్ కుమార్ రెడ్డి గారు నరసింహారెడ్డి గారు బాలసదనం సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది

## స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

**: ఏపీఈడబ్ల్యూ ఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి. నాగముని..**

**ఉదయం న్యూస్** నందికొట్కూరు జనవరి 20 :



విజయవాడలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ ఎం.అంబేద్కర్ ఐఏఎస్ ని వారి కార్యాలయంలో ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ జి .నాగముని పూల బొకేలు కమిషనర్ చేతికి ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేసి మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సింది




అక్షరాభ్యాసం కార్యక్రమం హొలగుంద ఉదయం న్యూస్ మండలం కేంద్రంలో నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేది వసంత పంచమి సందర్భంగా నేతాజీ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున హోళగుంద మండల పరిధిలోని గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ప్రారంభమగును అదేవిధంగా పాఠశాల ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమానికి వచ్చినటువంటి చిన్నారులకు ఉచితముగా పలకలు అందించబడును. అక్షరాభ్యాస కార్యక్రమానికి వచ్చేటటువంటి చిన్నారుల యొక్క తల్లిదండ్రులు పిల్లల యొక్క ఆధార్ కార్డును తీసుకొని రావలెను. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించబడును పాఠశాల కరస్పాండెంట్ గోపీనాథ మల్లికార్జున కొట్టేష్ నాగప్ప తెలిపారు.

## నువ్వుల పంటలో దిగుబడులు పెంచడానికి శిక్షణ కార్యక్రమం.



**ఉదయం న్యూస్ రుద్రవరం.**

మండల కేంద్రంరుద్రవరం లో మండల వ్యవసాయ అధికారి జి. సుమతి ఆధ్వర్యంలో నువ్వుల పంటలో దిగుబడులు పెంచడానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ సుజాతమ్మ మరియు డాక్టర్ సతీష్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాతమ్మ మాట్లాడుతూ నూనె గింజల పంటలు దిగుడులు పెంచడం కోసము షెడ్యూల్ కులాల ఉపప్రణాళికలో భాగంగా పలు గ్రామాల రైతులకు ఒక్కొక్క రైతుకు రెండు కేజీల చొప్పున 10మంది రైతులకు విత్తనాలుఉచితంగా పంపిణీ చేయడం జరిగినది .నువ్వుల పంటలో విత్తన శుద్ధి సమగ్ర యాజమాన్య పద్ధతులు దిగుబడి ఏ విధంగా పెంచాలనే సలహాలు సూచనలు రైతులకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల టిడిపి మండల నాయకులు పోలా గురుమూర్తి,అల్లాడి శేఖర్ విస్తరణ అధికారులు రాజు ఫహీమతబస్సుమ్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు వాసవి భవాని గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మా ఇళ్ల స్థలాలు కబ్జాకు గురి

**:నంద్యాల జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు నాగన్న**





**ఉదయం న్యూస్ నందికొట్కూరు జనవరి 20 :**

నందికొట్కూరు పట్టణం లో వికలాంగుల కు కేటాయించిన ఇళ్ల స్థలాలను మాకు దక్కకుండా కబ్జాకు గురి చేస్తున్నారని మంగళవారం నంద్యాల జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు నాగన్న మీడియాతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణంలో విభిన్న ప్రతిభావంతుల కొరకు 2004 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విభిన్న ప్రతిభవంతుల కొరకు పట్టణంలోని పగిద్యాలరహదారిలో

కోటివరాలు కార్యక్రమం లో భాగంగా 420 మంది విభిన్న ప్రతిభావంతులకు సర్వే నెంబర్ 229ఎ, 229బి లో 14 ఎకరాల 10 సెంట్లలలో 420 మందికి ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. అయితే శ్రీ ఆంజనేయ స్వామి భూమిఅని

సోమవారం దేవాదాయ శాఖ అధికారులు భూమినీ చదును చేసి బోర్డు ఏర్పాటు చేసి వికలాంగుల కేటాయించిన స్థలాన్ని ఆక్రమణ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన చెందారు. 2025 నవంబర్లో ఇంటిస్థలాలు లే అవుట్ వేయాలంటూ లోకా అదాలత్ కోర్టు ను ఆశ్రయించిన నే టికి తమ స్థలాలను చూపించకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు.కాబట్టి మాకు ఇళ్ల స్థలాలు లేఔట్ వేసి స్థలాలు చూపించాలని మీడియా ద్వారా సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులైన మహిళలు, పురుషులు,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు

తిరువనంతపురం: శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇటీవల సుప్రీం కూడా ఈ ఏసుపై సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్‌లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరింత క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టడానికి బంగారు తాపడాల పునరుద్ధరణ పనుల్లో భాగమైన ఇతర అధికారులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన టీడీబీ మాజీ అధ్యక్షులు ఎ.పద్మకుమార్, మాజీ సభ్యుడు కె.పి.శంకరదాస్‌ల హయాంలోనే ఈ అక్రమాలకు బీజం పడిందన్నారు. శబరిమల ఆలయంలో ఆన్-సైట్ తనిఖీ చేయాలని కేరళ హైకోర్టు ఇటీవల సిట్ అధికారులను ఆదేశించింది. మరోవైపు ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని భక్తులు,

పలువురు అధికారులు డిమాండ్ చేస్తున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం

**హొళగుంద ఉదయం న్యూస్**

మండలం పరిధిలో గ్రామంలో గజ్జ హల్లి సీఎం సహాయనిది పేదలకు వరమని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు అన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణే కూటమి తొలి ప్రాధాన్యమని అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు అండనిస్తుందన్నారు. మంగళవారం గ్రామంలో అనారోగ్య బాధితులైన ముల్ల ఆలం భాషకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ముల్ల ఆలం, షేక్షవాలి, వారి కుటుంబ సభ్యులు సీఎం గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉదయం న్యూస్

## స్మశానానికి దారి ఏర్పాటు చేస్తాం ప్రజలు అధైర్య పడవద్దు:

బద్వేలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కాశినాయన మండలం మిద్దెల ఎస్సీ కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నారు. వారిలో ఎవరైనా మరణిస్తే పంట పొలాల గట్టుమీద, నీటి గుంటల మీద వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని సోమవారం కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేయడం తో పలు వార్త కథనాలు వచ్చాయి. ఈ విషయంపై టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి మండల తాసిల్దార్ వెంకటసుబ్బయ్య తో కలసి స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించారు.ఎవరైనా మరణిస్తే ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఆయనకు విన్నవించుకున్నారు. ఎవరు అధైర్య పడవద్దని సంబంధిత అధికారులతో చర్చించి మీ సమస్యను పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్మశానానికి వెళ్లే దారి గురించి విచారణ చేపట్టి వేగంగా తమకు నివేదిక అందిస్తే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తామని అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించి స్మశాన సమస్యను తెలుసుకునేందుకు స్వయంగా ప్రజల వద్దకు వచ్చిన రవీంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు ఆరచవతీతీచ అమర్నాథ్ రెడ్డి, వీఆర్వో,సర్వేయర్,టీడీపీ నాయకులు పోలిరెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఆసుపత్రుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**రాయచోటి ,జనవరి 20: (ఉదయం ప్రతినిధి)**




ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేస్తోందని మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి కేర్ యూనిట్ను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని అన్ని విభాగాలను అభివృద్ధి చేసి పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తాం..ఆస్పత్రి అభివృద్ధి కి కమిటీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ప్రత్యేకంగా చొరవ చూపుతూ అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు. రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా నలుమూలల నుంచి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులకు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారని వైద్యులు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో కావలసిన పరికరాలు సమకూర్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో ఉన్న జనరేటర్స్ కు తన సొంత నిధులతో డీజిల్ సరఫరా చేస్తానని మంత్రివర్యులు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు చాలావరకు పేదవాళ్లు వస్తుంటారని దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందుతుంది అనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించాలన్నారు.

ఆసుపత్రిలో ఎటువంటి చిన్న సమస్య వచ్చిన వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆసుపత్రి అభివృద్ధిపై పలు అంశాలను వైద్యులు, సిబ్బందితో సుదీర్ఘంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు...రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 23 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణా పనులను మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూరాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## మున్సిపాలిటీ వాటర్ లైన్ మ్యాన్ శంకర్ కు ఆర్థిక సాయం అందించిన.మాజీమున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా వనపర్తి పట్టణం రెండో వార్డుకు చెందిన వాటర్ లైన్ మాన్ శంకరకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మహబూబ్నగర్ మల్లికా హాస్పిటల్ కు అత్యవసరంగా తరలించి అక్కడ వైద్య సేవలు కు బి కృష్ణ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శంకర్ను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారికి ధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు రాజు బి వెంకటేష్ వినోద్ చందు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్,ఏజెన్సీల దంద్దా పై చర్యలేవి..?

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో మెడికల్? షాప్,ఏజెన్సీలా నిర్వాహకుల పై చర్యలుతీసుకోవడం అధికారులు విఫలం చెందారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు ఆరోపించారు.మంగళవారం స్థానిక పట్టణంలో రెవెన్యూ కార్యాలయం లో ఇంచార్జ్ ఎంఆరచవతీతీచ కె.శ్రీనివాసులు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెడికల్ షాప్ లో మందులు అమ్ముటకు రిజిస్టర్ ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ కలిగిన వ్యక్తినే మందులు అమ్మకాలు జరపాలి అది పాటించకుండా అర్హత లేని వ్యక్తులతో మెడిషన్ అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు అన్నారు.అదేవిధంగా మెడికల్ షాప్ కానీ ఏజెన్సీలకు మందులకు వెళ్లాలంటే వైద్యుల మందుల రేఫర్ రసీదు ఉంటానే మందులు అమ్మకాలు జరపాలి కానీ అవేవి పాటించకుండా మెడికల్ షాప్ యాజమాన్యం తెల్ల చిత్తు కాగితాల్లో మెడిషన్ అమ్ముతూ రోగులు అడగ్గానే మెడికల్? షాపుల నిర్వాహకులు ప్రాణాంతకమైన నిద్రమాత్రలు, స్టెరాయిడ్స్? వంటి మందులు అమ్ముతున్నారని వారు అన్నారు. అలాగే మెడికల్ ఏజెన్సీల ను విద్య అర్హత లేని ఆరచవతీతీచంపి లు ఏర్పాటు చేసుకొని రికార్డులు సక్రమంగా లేకుండా కాలం చెల్లిన మందులు అమ్ముతూ లక్షల డబ్బులు దండుకుంటున్నారని వారు అన్నారు. కావున మెడికల్ షాప్, ఏజెన్సీ లపై తక్షణమే చర్యలుతీసుకోవాలి లేనిపక్షంలో మెడికల్ షాప్, ఏజెన్సీ లపై దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు మల్లి, యువరాజు, కాశీం, బాషా, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలి: రాజగోపాల్ పేట వివేక్

**నంగునూరు ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా, నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో రోడ్డు భద్రతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ పేట ఎసచవతీతీచ వివేక్ పాల్గొని వాహనదారులకు రోడ్డు నిబంధనలపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎసచవతీతీచ వివేక్ మాట్లాడుతూ. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి, సిద్దిపేటను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసిన వారవుతారని హెచ్చరించారు. గ్రామీణ రోడ్లపై అతివేగంతో వెళ్లడం, ఓవర్?లోడింగ్?తో ప్రయాణించడం వల్ల అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ నియంత్రణ పాటించాలని కోరారు.

తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ అవగాహన సదస్సులో స్థానిక పోలీస్ సిబ్బంది, వాహనదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



ఈ హుండీ లెక్కింపు దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కె. వాణి వారి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి శ్రీ బి.సుధాకర్ రెడ్డి గారు, అసిస్టెంట్ కమీషనర్/డిస్ట్రిక్ట్ ఎండోమెంట్స్ అధికారి, కర్నూల్, శ్రీ పి.సి రాంప్రసాద్ గారు, గ్రేడ్-1 కార్యనిర్వహనధికారి గ్రూప్ టెంపుల్స్ ఆదోని, దేవస్థాన పర్యవేక్షకులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉరుకుంద సిబ్బంది మరియు శ్రీ భ్రమరాంబ సేవాసమితి ఆదోని వారు పాల్గొనియున్నారు.

## డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దు : పస్పిల్ మున్నా



**ఆత్మకూరు ఉదయం న్యూస్**

విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణగా మెలిగి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకో రావాలని ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఈ సందర్భంగా స్తానిక ఆత్మకూర్ లోని ప్రైవేట్ పాఠశాలలు అయిన నారాయణ విద్యావిహార్,చైతన్య హైస్కూల్,ప్రగతి హైస్కూల్,పద్మావతి హైస్కూల్,శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత పాఠశాలల యాజమాన్యాలతో కలిసి విద్యార్థులకు చెడు వ్యసనాల వల్ల కలిగే నష్టం గురించి వివరించారు. విద్యార్థులు మంచి స్నేహాన్ని తప్ప చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి తల్లితండ్రులు తమ పిల్లలను ఉన్నతస్తాయి లో చూడాలని చదివిస్తారని మీరందరూ బాగా చదువుకొని తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని విజ్ఞప్తి చేశారు. గుట్కా,సిగరెట్, మొబైల్ ఎక్కువగా వాడటం చేయరాదని, చిన్న పిల్లలు మోటార్ సైకిల్ నడపడం చెయ్యరాదని తెలిపారు. ప్రతిఒక్క విద్యార్థి ప్రతిరోజు తన చదువు తన స్కూల్ అయిపోయిన తర్వాత ఆత్మకూర్ స్టేడియం లో క్రీడలు నేర్చుకోవాలని క్రీడలు ఆడడం వల్ల ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాఠశాల యాజమాన్యాలు మరియు స్పోర్ట్స్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ లోని నాలుగు రోడ్ల సర్కిల్ నందు మంగళవారం సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు గురు స్వామి ఆధ్వర్యంలో సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు పెద్ద బాల నరసింహులు బృందం మరియు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు నాగేశ్వరరావు,చంద్ర మధు, సుబ్బరాయుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

## పోలీసులపై చర్యలకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు.




**ఉదయం న్యూస్ :దేవనకొండ జనవరి 20**

2025 సంవత్సరం డిసెంబర్ నెల 24వ తేదీ కోర్టులో ఓ కేసులో లొంగిపోవడానికి వచ్చిన ముద్దాయిని కోర్టు లోకి చొరబడి ముద్దాయిని బయటకు లాక్కో వెళ్లి, కోర్టు ధిక్కరణకు పాల్పడిన చిప్పగిరి పత్తికొండ ఎసచవతీతీచలపై చర్యలు తీసుకోవడం లో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు అని న్యాయవాదులు ఎన్ .కృష్ణయ్య, చంద్రశేఖర్ నాయుడు, మహేష్ అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండలో న్యాయవాదులు స్థానిక నాలుగు స్తంభాల మండపం వద్ద 26 వ రోజు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కోర్టు ధిక్కరణకు పాల్పడిన పోలీసులపై ఎలాంటి చర్యలు లేకపోవడం న్యాయ వ్యస్థకు అవమాన పరిచినట్లు భావించాలి అన్నారు. కోర్టు దిక్కరణకు పాల్పడిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. వారిపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు బార్ వైస్ ప్రెసిడెంట్ జెగ్గిలి రవికుమార్ , జాయింట్ సెక్రెటరీ నరసరావు,కారప్ప, నాగభూషణ్ రెడ్డి ప్రసాద్ బాబు, రవి ప్రకాష్, నారాయణస్వామి,ప్రసాద్ బాబు, శ్రీనివాస్ రెడ్డి వీరేష్ , ఇలియాస్ వెంకటేశ్వర్లు,సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు

**ఉదయం న్యూస్ రుద్ర వరం**



అమ్మవారి పల్లకి గ్రామోత్సవం నిర్వహించిన ఆర్యవైశు ్యలుఆర్యవైశ్యుల ఇలవేల్పైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు రుద్రవరం శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి వేద పండితులు రామడుగు కౌసి విశ్వనాథ శర్మ, శేషఫణి శర్మ ల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. మొదట అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహిం చారు. అంతరం అమ్మవారిని అలంకరించి దూప దీప నైవేద్యాలతో అర్చన మరియు మంగళ హారతి నిర్వహించారు. పూజ అంతరం గణపతి హోమం, పంచసూక్త హోమం నవగ్రహ హోమం మరియు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయత్రం అమ్మవారి పల్లకి గ్రామోత్సవం నిర్వహించి తదుపరి కుంకుమార్చన మహా మంగళ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంకదార శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు కోశాధికారి నల్లగట్ల వెంకట సత్యనారాయణ, సంఘం పెద్దలు గంగిశెట్టి తిమ్మయ్య, చోళవేటి వెంకటశెట్టి, పెరుమాళ్ళ నరసింహయ్య, కమిటీ సభ్యులు, యువజన సంఘం మరియు రుద్రవరం గ్రామ మరియు మండల పరిసర ప్రాంతాల ఆర్యవైశ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




పాత్రికేయులంతా సంఘటితంగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేయాల్సిందిగా అమ్మ మరియు ఆర్కా హాస్పిటల్స్ అధినేత ప్రముఖ వైద్యులు లాప్రోస్కోపిక్ సర్జన్ త్రినాథ్ పిలుపునిచ్చారు .నేడు రాయలసీమ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రచురించిన క్యాలెండర్ను ఆవిష్కరిస్తూ ఆ విధంగా అన్నారు ముఖ్యంగా పాత్రికేయులంతా అనారోగ్యాల కు గురి కాకుండా ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు . ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ త్రినాథ్ తో పాటు రాయలసీమ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ కూడా ఉన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# గజ్వేల్ పట్టణంలోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఏఎంసి ఛైర్మన్ నరేందర్, పిడి మెప్మా హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలకిషన్, తహసిల్దార్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
నేను కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహిళలందరినీ గజ్వేల్ ఐ ఓ సి లో అనేక సార్లు కలవడం జరిగింది.
ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు అన్నియు మహిళా ప్రాధాన్యమే మొదటిది.
గజ్వేల్ నియోజకవర్గం వారిగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా మొత్తంలో 12500 ఇండ్లు మంజూరు జరిగిందని అందులో 90 శాతం గ్రౌండింగ్ చేశారని 80 శాతం మందికి ఆయా స్థాయిలో డబ్బులు కూడా వారి అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసింది.
రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ తో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చడం జరిగింది. పేద వారి నాణ్యమైన ఆహారం అందించడం కోసం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు.జిల్లాలో రైతు భరోసా కింద 390 కోట్ల రైతుల ఖాతాలో జమ చేశారు.
గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు గృహాలకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుంది.
వడ్డీలేని రుణాలు గజ్వేల్ అర్బన్ లో 1 కోటి 28 లక్షల ఆయా గ్రూపులకు అందజేయడం జరిగింది.
ఇందిరమ్మ చీరలు పంపిణీ పట్టణంలో చేయడం 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరకు హర్హులే గ్రూపులో ఉన్నవారికి మాత్రమే ఇస్తారనే అపోహ వద్దని తెలిపారు.
మీ వార్డుల వారీగా అర్హత గల ప్రతి మహిళలకు అధికారులు చీరల పంపిణీ లో చేస్తారని వార్డు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.
ప్రభుత్వం అందించే అన్ని పథకాలను స్వీకరించి మహిళలకు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా లబ్ది పొందాలని తెలిపారు.అనంతరం అధికారులతో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు.



**రాయలసీమ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రచురించిన క్యాలెండర్ ఎంతో సుందరంగా ఉందని అలాగే పాత్రికేయులు కూడా నిక్కచ్చిగా వార్తలు ఉండేలా ప్రయత్నించాలన్నారు. అలాగే వారి వారి విధి నిర్వహణలో వారి ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని పనిచేయాలనీ అశ్విని హాస్పిటల్ అధినేత ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ మరియు లాప్రో స్కోపీ సర్జన్ డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి అన్నారు . ప్రతి సంవత్సరం ప్రతి సంవత్సరం ఎంతో సుందరంగా మరెన్నో కాలమాన పట్టికలు ప్రచురించాలని ఆయన ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు**

# ఉగాది నుంచి 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టు అమలు

**ఉదయం న్యూస్**




రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు త్రికరణ శుద్ధిగా భాగస్వామ్యం తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు కావాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖౌ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని నిర్దేశం చేశారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత వర్గాలకు సూచనలు చేశారు. మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుపై చర్చించారు. ప్రాజెక్టు ప్రణాళికలు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు ప్రాజెక్టుకి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్రం మొత్తం భూ భాగంలో 2047 నాటికి 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. ఈ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాల్సి ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.., వచ్చే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాల్సి ఉంది. అందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలి. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సి ఉంది. అందులో ఉద్యానవన శాఖ 12 శాతం మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాల్సి ఉంది. ్రపతి మొక్కా పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడాలి
వీటితోపాటు అటవీ, పర్యావరణ శాఖలు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, నీటిపారుదల శాఖ, పాఠశాల విద్యాశాఖ, రోడ్లు భవనాల శాఖ, పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న రైల్వే తదితర శాఖలు తమ తమ పరిధిలో లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది. జాతీయ రహదారులకి ఇరువైపులా మొక్కలు నాటే సంప్రదాయం ఉంది. దీన్ని రాష్ట్ర పరిధిలోని రహదారుల నిర్మాణంలోనూ అమలు చేయాలి. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు కూడా గ్రీన్ కవర్ పెంపునకు దోహదపడుతుంది. 970 ఎకరాల తీర ప్రాంతం వెంబడి 40 శాతం అటవీ శాఖ పరిధిలో ఉండగా, మిగిలిన భూభాగంలో ప్రాజెక్టుని ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరం అయిన ప్రణాళికలు ఆయా శాఖలు సిద్ధం చేయాలి. తీర ప్రాంతం వెంబడి ఉన్న ప్రాంతంలో అక్కడ వాతావరణ పరిస్థితులకు తట్టుకునే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పారిశ్రామిక కారిడార్లలో కాలుష్య నియంత్రణకు తోడ్పడే మొక్కలను పెంచాలి. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే పండ్ల రకాల మొక్కలు పెంచాలి. కాలువగట్లు, చెరువుల గట్ల వెంబడి కూడా పండ్ల మొక్కలు నాటాలి. మనం నాటే ప్రతి మొక్క పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడే స్వజాతి మొక్కలు ఉండేలా చూసుకోవాలి. అందుకు సంబంధించి శాఖల వారీ యాక్షన్ ప్లాన్ అవసరం. నిర్దేశిత సమయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ప్రణాళికలు సిద్ధం చేయండి. ముఖ్యమంత్రి శ్రీ ఏఅఎఅ గారు 50 శాతం గ్రీనరీ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు ముఖ్యమంత్రి గారితో చర్చిస్తాం.. లక్ష్యాలకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేసే బాధ్యతను యంత్రాంగం నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లాలి. అన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అటవీ పర్యావరణ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ, రవాణాశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణబాబు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ బుడితి రాజశేఖర్, పీసీసీఎఫ్ శ్రీ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారుల, శ్రీ మల్లికార్జునరావు, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీ రంజిత్ భాషా, ఏపీఐఐసీ వి.సి.ఎం.డి. శ్రీ అభిషిక్త్ కిషోర్, నీటిపారుదలశాఖ, పట్టణాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఒకేసారి రెండు గిరిజన జాతరలు

**భక్తులతో కళకళలాడుతున్న మేడారం, కేస్లాపూర్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**







తెలంగాణలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రెండు మహా జాతరలు ఒకేసారి జరుగుతుండటం విశేషం. వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్?లో నాగోబా జాతర, అలాగే ప్రపంచ ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో రాష్ట్రం భక్తి శ్రద్ధలతో వెల్లివిరుస్తోంది.
ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం జాతర జరగనుండగా, ఇప్పటికే 10 రోజుల ముందుగానే సందడి మొదలైంది. దేశం నలుమూలల నుంచి భక్తులు మేడారం గ్రామానికి భారీగా తరలివస్తున్నారు. కోట్లాది మంది భక్తులు హాజరయ్యే ఈ జాతరను. తెలంగాణ కుంభమేళా గా అభివర్ణిస్తారు. ఎంతటి రద్దీ ఉన్నా ఇప్పటి వరకు తొక్కిసలాటలు జరగక పోవడం ఈ జాతర ప్రత్యేకతగా నిలుస్తోంది.
ఇదే సమయంలో కేస్లాపూర్?లో నాగోబా జాతర ఘనంగా కొనసాగుతోంది. గోండీ గిరిజనుల ఆరాధ్య దైవమైన నాగోబా దేవుడికి నిర్వహించే ఈ జాతరకు విశేష ప్రాధాన్యత ఉంది. ఈ నెల 22న ప్రజాదర్బార్, 23న బేతాల్ పూజతో నాగోబా జాతర ముగింపు కానుంది.
ఒక వైపు మేడారం, మరోవైపు కేస్లాపూర్
రెండు జాతరలతో తెలంగాణ గిరిజన సంస్కృతి వైభవం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

# వెండితో వెడ్డింగ్ కార్డు.. ధర రూ. 25 లక్షలు



రాజస్థాన్ జైపూర్ లో ఓ తండ్రి తన కూతురి పెళ్లి కోసం ఏకంగా 3 కిలోల స్వచ్ఛమైన వెండితో వెడ్డింగ్ కార్డ్ చేయించారు. దీని ధర అక్షరాలా ?25 లక్షలు. శివ్ జోహ్రీ అనే వ్యక్తి ఏడాది పాటు కష్టపడి, ఒక్క మేకు కూడా వాడకుండా 128 వెండి ముక్కలతో ఈ అద్భుతాన్ని సృష్టించారు. ఇందులో మొత్తం 65 మంది దేవుళ్ల ప్రతిమలను చెక్కించారు. తన కూతురి పెళ్లికి బంధువులతో పాటు సకల దేవతలను ఆహ్వానించాలనే ఉద్దేశంతోనే ఇలా చేశారట.

# మున్సిపల్ బరిలో కవిత: తెలంగాణ జాగృతి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ మున్సి పోల్స్ బరిలో కవిత తెలంగాణ జాగృతినిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సుమారు 20 నుంచి 30 స్థానాల్లో తమ అభ్యర్థులను దింపేందుకు కవిత వ్యూహరచన చేస్తున్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఆమె నివాసంలో ఆశావహులతో సమావేశమయ్యారు. నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థుల ప్రకటన వెలువడనుంది. సొంత గడ్డపై సత్తా చాటాలని చూస్తున్న జాగృతి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై పోటీ చేసే అవకాశం ఉంది.

# ట్యాపింగ్ కేసులో నెక్ట్స్ కేసీఆరే!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు బీఆరచవతీతీచస్ అగ్రనేతలను చుట్టు ముడుతోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటిసారిగా బీఆరచవతీతీచస్ కీలక నేత హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడం దర్యాప్తులో అతిపెద్ద మలుపు ఒక ప్రముఖ టీవీ ఛానల్ యజమాని ఇచ్చిన వాంగ్మూలం, అలాగే ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణలో వెల్లడించిన అంశాల ఆధారంగానే ఈ నోటీసులు అందించారు. హరీష్ రావు తర్వాత కేటీఆర్, కేసీఆర్?లకు నోటీసులు అందే అవకాశాలు ఉన్నాయి.
గతంలోనే ప్రచారం కాస్త ఆలస్యం..
అసెంబ్లీ సమావేశాల కంటే ముందే కేసీఆర్, కేటీఆర్, హరీష్?లకు నోటీసులు ఇస్తారని ప్రచారం జరిగినప్పటికీ, వ్యూహాత్మకంగా సిట్ ఇప్పుడు అడుగులు వేస్తోంది. తొలుత హరీష్ రావును విచారించి, ఆయన ఇచ్చే సమాచారం లేదా ఇతర నిందితుల స్టేట్?మెంట్లను క్రోడీకరించి తదుపరి నోటీసులను కేసీఆర్, కేటీఆర్?లకు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. ఈ ట్యాపింగ్ వ్యవహారం మొత్తం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగిందని, ఇంటెలిజెన్స్ వర్గాలకు పైస్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉండేవని ఇప్పటికే కొందరు అధికారులు వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది.
సజ్జనార్?ను హరీష్ టార్గెట్ చేస్తోంది అందుకే?
ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణను పర్యవేక్షిస్తున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్?ను లక్ష్యంగా చేసుకుని హరీష్ రావు చేస్తున్న ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ కండువా కప్పుకోవాలని అంటున్నారు. రోజూ వరుసగా ఆయనపై కామెంట్స్ చేస్తున్నారు. దర్యాప్తు సంస్థపై ఒత్తిడి తెచ్చేందుకు, దర్యాప్తును ప్రభావితం చేసేందుకే హరీష్ రావు ఈ విధమైన విమర్శలకు దిగుతున్నారని అనుకోవచ్చు.
బయటపడలేని విధంగా ఆధారాల సేకరణ:
సిట్ ఈసారి పక్కా సాంకేతిక ఆధారాలతో ముందుకు వెళ్తున్నట్లు కనిపిస్తోంది. ట్యాపింగ్ కోసం వాడిన ప్రైవేట్ డివైజ్?లు, ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్?ల రికవరీ ప్రయత్నాలతో పాటు, ఎవరి ఆదేశాల మేరకు డేటాను సేకరించారనే దానిపై ఇప్పటికే ఒక స్పష్టతకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 2023 ఎన్నికల సమయంలో దాదాపు 4 వేలకు పైగా ఫోన్ నంబర్లను అక్రమంగా ట్యాప్ చేశారనే అంశంపై సిట్ ఫోకస్ పెట్టింది. కనీస ఆధారాలు లభిస్తే..బీఆరచవతీతీచస్ అగ్రనేతలకు అరెస్ట్ గండం పొంచి ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. హరీష్ రావు విచారణ అనంతరం వెలువడే అంశాలు తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా ఉన్నాయి.

# సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్: హరీశ్ రావు

**హైదరాబాద్ ప్రతినిధి ఉదయం న్యూస్**



సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ హరీశ్ రావుతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బావమరిది బాగోతాన్ని బయటపెట్టినందుకే తనకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు పంపారని హరీశ్ రావు ఆరోపించారు. రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ప్రతీ ఎన్నికల సమయంలో డ్రామాలు చేస్తున్నారు. మేం తప్పు చేయలేదు. భయపడాల్సిన అవసరం లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. అయినా నోటీసులు ఎందుకు? మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే సీఎంకు బుద్ధి చెబుతారు అని ఫైరయ్యారు.

# ఏపీజేఎఫ్ సి.బెలగల్ మండలంనూతన కమిటీ ఎన్నిక.

## హాజరైన రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు.

## హాజరైన మండల స్థాయి అధికారులు

**ఉదయం న్యూస్ జనవరి 20**



మండలంలోని మహిళా భవన్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం యూనియన్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మండల కమిటీ సమావేశానికి ఏపీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా జిల్లా అక్రిటేషన్ కమిటీ మెంబర్ కే హరినాథరెడ్డి ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి రామకృష్ణ, ఏపీ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే మధు సుధాకర్ ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ ఎన్ ప్రసాద్ ఏపీ జె ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సి. సుదర్శన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మధు సుధాకర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఉన్న విలేకరులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గూర్చి మరియు విలేకరుల పట్ల నాయకులు గాని అధికారులు గాని అనుసరిస్తున్న విధానాలను పలు సందర్భాల్లో విలేకరులకు జరుగుతున్న అవమానాలను గూర్చి మాట్లాడుతూపలు సూచనలు చేశారు. అలాగే విలేకరులు ప్రతి గ్రామం నుండి వార్తల ను సేకరించి ఆ వార్తలను ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ పనిచేయడమే విలేకరి యొక్క విధి. ముఖ్యంగా ప్రజా సమస్యలను ముందుకు తీసుకోవడం అలాగే రాసినటువంటి వార్తలు వలన విలేఖరికి వచ్చే ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. ఇ న్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న విలేకరులకు ప్రభుత్వాలుసరైన ఆదరణ భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. దీనంతటికీ ముఖ్య కారణం జర్న లిస్టుల యూనియన్లు సరిగ్గా పనిచేయకపోవడమే ఒక కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా సి. బెలగల్ మండలంలో గత 15 సంవత్సరముల నుండి ఇంతవరకు ఏ జర్నలిస్టు యూనియన్ కమిటీలు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం. ఈరోజు ఏపీజేఎఫ్ మండల కమిటీ ఏర్పాటు అవడం మంచి శుభ సూచకం. ఇందులో గమనించవలసిన విషయం ఏమిటంటే ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ కేవలం అక్రిడేషన్ కార్డు ఉన్నవాళ్లు మాత్రమే జర్నలిస్ట్ అని తప్పుడు సంకేతం ప్రజలలోకి తీసుకెళుతున్నారు కానీ జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ప్రామాణికం కాదని అక్రిడేషన్ కార్డు కేవలం బస్సు పాసులకు మాత్రమే ఉపయోగపడుతుందని దానివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఒక యాజమాన్య సంస్థ (పత్రిక సంస్థ) ఐడి కార్డు ఉన్నవారు అందరూ జర్నలిస్టులే అని తెలిపారు. కొందరు అవకాశవాదులు అక్రిడేషన్ కార్డును అడ్డుపెట్టుకొని మిగతావాళ్లు విలేకరులు కాదు అని తప్పుడు సమాచారం ప్రజలకు చేర వేరుస్తున్నారన్నారు. అలాగే డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి మాట్లాడుతూ సిబెలగల మండల జర్నలిస్టులో అధికారులతో సఖ్యతగా మెలుగుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుకు సాగుతున్నారని ఆయా గ్రామాలలో ఉండే ప్రజాసమస్యలను వార్తల రూపంలో అధికారుల దృష్టికి తీసుకుపోవడంలో ముందుంటారనికొనియాడారు. ఏపీజేఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్థానిక ఎస్సై యు వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ మీడియా మిత్రులు వార్తలను తీసుకున్న తర్వాతే వార్తలను రాయాలని నిజాలను నిక్కచ్చిగా వార్తల రూపంలో ప్రజలకు తెలియజేయాలని నూతన కమిటీ సభ్యులకు తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల లోపాలను గుర్తించి ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ ముందుకు సాగాలని రాబోయే రోజుల్లో ఏపీజేఎఫ్ మండల కమిటీ మరింత ముందుకు సాగే మండలంలో పనిచేయుచున్న విలేకరులందరూ ఐక్యంగా ఉంటూ విజయ తీరాలని అందుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఏపీజేఎఫ్ మండల కమిటీ జర్నలిస్టులకు సన్మానం చేశారు. ఏపీజేఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా పి నాగరత్నం, అధ్యక్షుడిగా ఎం . వెంకప్ప ఉపాధ్యక్షుడిగా మల్లె పోగుయువరాజు ఏ అశోక్ కుమార్ ఏపీజేఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా బండారి బడే సావు ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ సెక్రెటరీ ఎస్ మాణిక్యం సి.రంగన్న కోశాధికారి యు నర్సింహులు సహయకార దర్శి ఎం మహేష్ పి దస్తగిరి యు మదిలేటి ఎస్ జాను నూతన కమిటీకి పూలమాలలు వేసి దు శ్యాలు వాళ్ళతో సత్కరించారు.

# నగదు ట్రోఫీని సొంతం చేసుకున్న అట్లూరు టీం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



సంక్రాంతి పండగ పురస్కరించుకొని అట్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా అట్లూరు తెలుగుదేశం పార్టీ నాయకులు క్రికెట్ ట ో ర్న వ ె ం ట్ నిర్వహించారు.
ఈక్రికెట్ టోర్నమెంటు ఈనెల 11వ తారీఖు నుండి నేడు 19 వ తేదీన జరిగిన ఫైనల్లో అట్లూరు టీం ?3,00,116/- నగదును ట్రోఫీని సొంతం చేసుకున్నారు ఈ నగదు ని ఆరవ శ్రీనివాసు రెడ్డి ఇచ్చారులిరెండవ స్థానం లో ఉన్న కోన రాజు పల్లె టీమ్ కు 2,00, 116 నగదు టోపీని దక్కించికున్నారు ఈ నగదుని అనగాని నాగ సుబ్బయ్య ఇచ్చారుమూడవ స్థానం లో ఉన్న లింగాలకుంట టీమ్ కు 1,00, 116 నగదు ట్రోఫీ ని దక్కించికున్నారు ఈ నగదు మాచునూరు మీనాక్షి రెడ్డి ఇచ్చారుఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బద్వేల్ రూలర్ సీఐ కృష్ణయ్య అట్లూర్ ఎస్సై నాగ కీర్తన తెలుగుదేశం పార్టీ నాయకులు
డా" రాజశేఖర్ గారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బ్యాంక్ శుభవార్త.. పెరిగిన వడ్డీ రేట్లు..



దిగ్గజ ప్రభుత్వ బ్యాంకుల్లో ఒకటి కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. తక్కువ కాల వ్యవధులపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఇది డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. మరి ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

లీడింగ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన కస్టమర్లు సహా జనరల్ సిటిజెన్స్‌కు గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంచేసింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై అదే విధంగా.. రూ. 2 కోట్ల నుంచి రూ. 10 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ పెరిగిన వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం 2023, డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. బ్యాంకు ఎక్కువ టెన్యూర్ ఉన్న కాల వ్యవధులపై కాకుండా.. తక్కువ (షార్టర్ పీరియడ్) ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌కు సంబంధించి వడ్డీ రేట్లు పెంచింది. వీటిల్లో ఏ కాలపరిమితులపై ఎలా వడ్డీ ఇస్తుందో మనం చూద్దాం.

రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వ్యవధి డిపాజిట్లపై.. 46 నుంచి 90 రోజుల టెన్యూర్ ఉన్న పై వడ్డీ రేట్లను 5.25 శాతానికి చేర్చింది. 91 రోజుల నుంచి 179 రోజుల వ్యవధి ఉన్న ఎఫ్‌డీలపై 6 శాతానికి పెంచడం విశేషం. 180 రోజుల నుంచి 210 రోజుల వరకు కాలవ్యవధి ఉన్న బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతానికి ఇదే సమయంలో 211 రోజుల నుంచి ఏడాది లోపు వ్యవధి ఉన్న డిపాజిట్లపై 6.50 శాతానికి వడ్డీ రేట్లను చేర్చింది. ఏడాది టెన్యూర్‌పై 7.25 శాతం వడ్డీ రేటు అమలు చేస్తోంది.

రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్స్‌పై రెండేళ్ల వ్యవధి ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచింది. దీని కింద సూపర్ సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం, సాధారణ ప్రజలకు 7.25 శాతం వడ్డీ వస్తుంది. ఈ వడ్డీ రేట్లను ఇతర బ్యాంకులతో పోల్చి చూద్దాం.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అక్టోబర్ 1న చివరిసారిగా వడ్డీ రేట్లను సవరించింది. ఇక్కడ వారం నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతంగా ఉంది. ఎస్‌బీఐలో వడ్డీ రేట్లు ఫిబ్రవరి 15 నుంచి స్థిరంగా ఉన్నాయి. అక్కడ జనరల్ పబ్లిక్‌కు 3 నుంచి 7.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ వస్తుంది. ఇక యెస్ బ్యాంకులో చూసినట్లయితే ఇక్కడ సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లకు ఇది 3.75 శాతం నుంచి 8.25 శాతంగా ఉంది. నవంబర్ 21 న చివరిసారి ఈ వడ్డీ రేట్లను సవరించింది బ్యాంక్.

# తులం బంగారానికి లోన్ ఎంతొస్తుంది..



బ్యాంకులు బంగారంపై లోన్ ఇవ్వడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తాయి. బంగారం తాకట్టు ఉంటుంది కాబట్టి సురక్షితమైన లోన్‌గా పరిగణిస్తాయి. ఎమర్జెన్సీగా డబ్బులు అవసరమైనప్పుడు వేగంగా లోన్ మంజూరయ్యే మార్గాల్లో గోల్డ్ లోన్ ఒకటిగా చెప్పవచ్చు. అయితే, గోల్డ్ లోన్ తీసుకునే ముందే కొన్ని విషయాలు తెలుసుకోవాలి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై బ్యాంకులు ఎంత రుణం ఇస్తాయి? వడ్డీ రేట్లు ఎంతుండొచ్చు? ఎలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి అనే అంశాలను ఓసారి తెలుసుకుందాం.

చిన్న వ్యాపారుల వద్ద బంగారాన్ని తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండడమే కాకుండా, మీ బంగారానికి భద్రత కూడా తక్కువే. అందువల్ల బంగారంపా రుణాలను పొందేందుకు బ్యాంకు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలను ఎంచుకోవడం మంచిది. వీటిలో ప్రాసెసింగ్ ఫీ ఉంటుందని గుర్తుంచుకోవాలి.

10 గ్రాములకు ఎంత లోన్ ఇస్తారు?

సాధారణంగా బ్యాంకులు 18 క్యారెట్ల నుంచి 24 క్యారెట్ల బంగారాన్ని తాకట్టుగా పెట్టుకుని లోన్ ఇస్తాయి. బంగారం విలువ కట్టేటప్పుడు ఆభరణాలపై ఉండే రాళ్లు, డిజైన్లను పరిగణనలోకి తీసుకోరు. బ్యాంకులు, బంగారం విలువపై 60 శాతం నుంచి 90 శాతం వరకు లోన్ వస్తుంది. అయితే, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాములు బ్యాంకులో తనఖా పెట్టాలనుకున్నప్పుడు గరిష్ఠం స్థాయిలో లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు మొగ్గు చూపుతాయి. బంగారం విలువలో 90 శాతం వరకు లోన్ రావచ్చు. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.64 వేల పైన ఉంది. 90 శాతం లోన్ ఇస్తే మీకు రూ.57 వేల వరకు లోన్ వస్తుంది. అయితే, బంగారం రేటు రోజు రోజు మారుతుంది కాబట్టి మీరు తీసుకునే సమయంలో ఉన్న విలువ ఆధారంగా లెక్కించుకోవాల్సి ఉంటుంది. కొన్ని బ్యాంకులు 60 శాతమే ఇవ్వొచ్చు.

వడ్డీ రేట్లు.. బ్యాంకులు ఎన్‌బీఎఫ్‌సీలు బంగారు రుణాలపై 8 నుంచి 26 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేస్తుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ బ్యాంకులు, వ్యవసాయ ఖర్చుల కోసం తక్కువ వడ్డీ రేటుకే బంగారు రుణాలు ఇస్తాయి. అయితే, రుణ గ్రహీతలు వారి పేరు మీద ఉన్న భూమి శిస్తు రశీదులు చూపెట్టాలి. ఇతర రుణాలపై బ్యాంకులు చక్రవడ్డీ వసూలు చేస్తాయి. బంగారు రుణాలపై సాధారణ వడ్డీ మాత్రమే వసూలు చేస్తాయి. రుణ బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లించకపోతే బ్యాంకులు వివిధ మార్గాల ద్వారా నోటీసులు పంపిస్తాయి. వాటికి గడువు తేదీలోగా స్పందించకపోతే బంగారాన్ని వేలం వేస్తాయి.

## రూ.4 లక్షల కోట్లు పెరిగిన సంపద!



దేశీయ బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు సోమవారం ఆరంభం నుంచే జోష్ లో కొనసాగుతున్నాయి. బాంబే ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ ఒక స్థాయిలో 1000 పాయింట్ల మేర పెరిగింద. కీలక రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం మార్కెట్లలో జోష్ నింపినట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెన్సెక్స్ మధ్యాహ్నం 1 గంట సమయంలో 1033 పాయింట్లు పెరిగి 68,514 మార్క్ వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక నిఫ్టీ 50 ఇండెక్స్ సూచీ 317 పాయింట్లు లాభపడి 20,585 మార్క్ పై కొనసాగుతోంది. రూ.4 లక్షల కోట్లు.. స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో కొనసాగుతున్న క్రమంలో బీఎస్‌ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ కేవలం 15 నిమిషాల్లోనే రూ. 4.09 లక్షల కోట్లు పెరిగింది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ. 341.76 లక్షల కోట్లకు చేరింది. డిసెంబర్ 3వ తేదీన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. సెన్సెక్స్‌లో ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్అండ్ టీ, ఎన్‌టీపీసీ, ఎయిర్ టెల్ టాప్ గెయినర్స్ గా ఉన్నాయి. దాదాపు 2 శాతానికిపైగా లాభపడ్డాయి. మరోవైపు.. ఎంఅండ్‌ఎం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ సైతం మంచి లాభాల్లో కొనసాగుతున్నాయి. నెస్లే మాత్రమే నష్టాల్లో ప్రారంభమైంది. ఇదే సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్ 14 శాతం మేర పెరిగాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 14 శాతం, అదాని పవర్, అదానీ గ్రీన్ ఎనర్జీ 12 శాతం, అదాని ఎంటర్ ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ విల్మార్ 6- 8 శాతం మేర పెరిగాయి.

కారణాలు ఇవే.. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. మార్కెట్లు ఎక్కువల రాజకీయ స్థిరాత్వాన్ని కోరుకుంటాయని, మరోసారి మోడీ సర్కార్ వచ్చే సూచనలతో మార్కెట్లు దూసుకెళ్తున్నట్లు నిపుణులు పేర్కొన్నాయి. మరోవైపు.. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం కూడా కలిసి వచ్చింది. యూఎస్ ఫెడరల్ బ్యాంక్ మరోసారి వడ్డీ రేట్ల పెంపు సూచనలతో ట్రేజరీ యీల్డ్స్ కనిష్ట స్థాయికి పడిపోయాయి. మరోవైపు.. శుక్రవారం రూ. 1,589 కోట్లు విదేశీ మదుపరులు ఇన్వెస్ట్ చేయడం కలిసొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర 80 డాలర్ల కిందకు రావడం కూడా సానుకూలంగా మారినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# కొత్త సర్వీసులు.. ఫీచర్స్, బెనిఫిట్స్ ఇవే..

ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో ఇకపై సులభంగా పేమెంట్లు చేయొచ్చు. ఈ సర్వీసుల్ని ఉచితంగానే పొందొచ్చు కూడా. ఎస్‌బీఐకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది కస్టమర్లు ఉన్న సంగతి తెలిసిందే.


దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంకు, అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన భారతీయ స్టేట్ బ్యాంక్.. తాజాగా తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని వల్ల చాలా మందికి ఊరట కలుగుతుందని చెప్పొచ్చు. ఇంతకీ ఈ బ్యాంక్ ఏ సర్వీసుల్ని తీసుకొచ్చిందనేది మనం ఇప్పుడు చూద్దాం.

తాజాగా ఎస్‌బీఐ.. వర్చువల్ డెబిట్ కార్డు సర్వీసుల్ని అందుబాటులోకి తెచ్చింది. యోనో కస్టమర్లు ఇకపై ఈ సర్వీసుల్ని ఇప్పుడు ఇంటి దగ్గరి నుంచే పొందొచ్చు. యోనో యాప్ ద్వారా ఈ వర్చువల్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు. ఫిజికల్ డెబిట్ కార్డు కోసం బ్యాంకుకు వెళ్లే పని లేకుండానే.. ఆన్‌లైన్‌లో ఈజీగా వర్చువల్ డెబిట్ కార్డు వస్తుంది. ఈ డెబిట్ కార్డు ఎలా పొందాలి? దీనితో కలిగే బెనిఫిట్స్ ఏంటి.. అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఆ వివరాల్ని ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ఎస్‌బీఐకి చెందిన యోనో యాప్ వాడుతున్నారా? ఈ యాప్‌తో తక్షణమే వర్చువల్ డెబిట్ కార్డు జనరేట్ చేసుకోవచ్చు. దాని




ద్వారా క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్స్ నిర్వహించుకోవచ్చు. అలాగే కాంటాక్ట్‌లెస్ పేమెంట్స్ కూడా చేయొచ్చు. ఇంకా కార్డు యూసేజ్ కస్టమైజ్ చేసుకోవచ్చు. లిమిట్ సెట్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. రూపే, వీసా, మాస్టర్ కార్డ్ ఆప్షన్లలో లభిస్తుంది. మీరు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఈ వర్చువల్ డెబిట్ కార్డు వినియోగించుకోవచ్చు.

ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ క్షణాల్లో వస్తుంది. ఇ-కామర్స్ లావాదేవీల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు. కాంటాక్ట్ లెస్ పేమెంట్స్ చేసుకోవచ్చు. ట్రాన్సాక్షన్లను కూడా మొబైల్ ద్వారా చెల్లించవచ్చు. జీరో ఇష్యూయెన్స్ ఫీజు బెనిఫిట్ ఉంది. వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా లేవు. ఎకో ఫ్రెండ్లీగా ఉంటుంది. మీరు యోనో యాప్ ఉపయోగిస్తున్నట్లయితే.. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ సేవలు పొందొచ్చు. ఎప్పుడు కావాలన్నా అప్పుడు ఈ సేవలు పొందే వీలుంటుంది. క్షణాల్లోనే కార్డును జనరేట్ చేసుకోవచ్చు.




# సుకన్య సమృద్ధి ఖాతా ఫ్రీజ్ అయిందా? ఇలా యాక్టివేట్ చేసుకోండి!

పాప పేరుపై సుకన్య సమృద్ధి యోజనలో ఇన్వెస్ట్ చేస్తూ మధ్యలో ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో విఫలమయ్యారా? మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతా ఫ్రీజ్ అయిందా? అయితే జరిగేది ఇదే. మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలో తెలుసా? సింపుల్ ప్రాసెస్.. తెలుసుకోండి.

ఆడ పిల్లల భవిష్యత్తు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది. 10 ఏళ్ల లోపు ఆడ పిల్లల పేరుపై పెట్టుబడి పెట్టవచ్చు. వారి ఉన్నత చదువులు, పెళ్లి ఖర్చులకు ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే అవకాశం ఉంటుంది. నెల నెలా చిన్న మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ స్కీమ్‌లో వడ్డీ రేటు 8 శాతం మేర అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఇచ్చే వడ్డీ కన్నా ఇది ఎక్కువే. ప్రతి ఏటా కంపౌండింగ్ ప్రయోజనం ఇందులో ఉంటుంది. ఇందులో ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ ప్రకారం పన్ను రాయితీ సైతం పొందవచ్చు. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం సాధారణంగా ఇది 21 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ కలిగి ఉంటుంది. ఏడాది రూ.250 నుంచి రూ. 1.5 లక్షల వరకు ఇందులో ఇన్వెస్ట్ చేయవచ్చు. పోస్టాఫీసులు, బ్యాంకుల్లో ఈ ఖాతా తెరవచ్చు.

అయితే, చాలా మంది సుకన్య సమృద్ధి యోజన ఖాతా తీసుకుని కొన్ని నెలలు రెగ్యులర్‌గా పేమెంట్స్ చేసినా.. ఆ తర్వాత వివిధ కారణాలతో పేమెంట్స్ చేయడంలో విఫలమవుతున్నారు. ఇలా ఇన్‌స్టాల్‌మెంట్ పేమెంట్స్ చేయడంలో విఫలమైతే ఆ ఖాతా ఫ్రీజ్ అవుతుంది. అంటే మీ ఖాతా ఇన్‌యాక్టివ్ అవుతుంది. ఇలా అంకౌంట్ ఫ్రీజ్ అయితే ఏం జరుగుతుంది? ఎలా యాక్టివేట్ చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

యాక్టివేట్ చేసుకోండిలా.. మీ అకౌంట్ ఉన్న పోస్టాఫీసు లేదా బ్యాంక్ బ్రాంచుకు వెళ్లాలి. ఖాతాదారుల పేరు, అకౌంట్ నంబర్, ఎందుకు ఖాతా ఫ్రీజ్ అయ్యింది అనే కారణాలు తెలుపుతూ రాతపూర్వకంగా తమ ఖాతాను యాక్టివేట్ చేయాలంటూ వినతి పత్రం అందజేయాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించాలి. మీ ఖాతా ఎన్ని సంవత్సరాలు ఫ్రీజ్ అయితే అన్ని ఏళ్లకు రూ.50 చొప్పున పెనాల్టి చెల్లించాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించినట్లయితే అధికారులు వాటిని పరిశీలించి మీ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత మీరు మళ్లీ రెగ్యులర్‌గా డిపాజిట్ చేసుకుని బెనిఫిట్స్ పొందవచ్చు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ అనేది తిరిగి యాక్టివేట్ చేసుకోవాలంటే ఖాతా ఫ్రీజ్ అయ్యి మూడేళ్లలోపు ఉండాలి. మూడేళ్ల నిర్దేశిత పీరియడ్ దాటినట్లయితే రివైవల్ చేసే అర్హతను కోల్పోతారు. ఇన్‌యా క్టివ్‌గా మారిన ఆరు నెలల లోపు ఖాతాను పునరుద్ధరించడంలో విఫలమైతే, మిగిలిన బ్యాలె న్స్ ప్రభుత్వా నికి బదిలీ చేయబడుతుంది.



# విప్రో బాటలోనే మరో ఐటీ దిగ్గజం షాకింగ్ నిర్ణయం..

భారత దిగ్గజ ఐటీ కంపెనీలు ఇటీవలి కాలంలో షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో.. దీనిని తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఇందులో భాగంగానే కొద్దిరోజుల కిందట భారత ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో కీలక నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు అదే బాటలో పయనించింది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.




ఇంతకీ ఏం నిర్ణయం తీసుకుందంటే? దేశంలోని మూడో అతిపెద్ద ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కఠిన నిర్ణయం తీసుకుంది. బెంగళూరులోని తన కార్యాలయం ఆస్తుల్ని విక్రయించేందుకు సిద్ధమైంది. అనవసర ఖర్చుల మదింపులో భాగంగానే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నాన్- కోర్ రియల్ ఎస్టేట్ ఎస్టేట్ అసెట్స్ మానిటైజే చేసేందుకు, కార్యకలాపాల్ని క్రమబద్ధీకరించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు చెప్పారు. కొద్ది రోజుల కిందట దిగ్గజ ఐటీ సంస్థ విప్రో కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకున్న సంగతి తెలిసిందే.

విప్రో.. హైదరాబాద్, బెంగళూరులోని తన రెండు ఆఫీసులకు చెందిన ఆస్తుల్ని విక్రయించాలని చూస్తోంది. ఈ ఆస్తుల విక్రయంతో వచ్చిన నగదును కార్యకలాపాల స్థిరీకరణ కోసం వినియోగించాలని భావిస్తున్నట్లు ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. హైబ్రిడ్ వర్క్ మోడ్‌తో.. ఆఫీసుల అవసరం తగ్గినందునే.. వేర్వేరు నగరాల్లోని కార్యకలాపాల్ని స్థిరీకరించడం కోసం ఇలా చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని 14 ఎకరాల స్థలం, బెంగళూరులోని 25 ఎకరాల స్థలం విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఇప్పుడు హెచ్‌సీఎల్ టెక్ కంపెనీ.. బెంగళూరు జిగానీ పారిశ్రామిక ప్రాంతంలో 27 ఎకరాల మేర విస్తరించి ఉన్న స్పెషల్ ఎకనామిక్ జోన్ క్యాంపస్ విక్రయించాలని చూస్తోంది. ఈ మొత్తం ప్రాంతం విస్తీర్ణం 1.6 మిలియన్ చదరపు అడుగులు. ఇక ఈ ప్రాపర్టీ విలువ రూ. 550 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. రోషిణీ నాడార్ నేతృత్వంలోని టెక్ వేగంగా అభివృద్ధి చెందటమే కాకుండా.. కొత్త రంగాల్లోకి కూడా ప్రవేశించాలని చూస్తోంది. కర్ణాటకలో సెమీకండక్టర్ చిప్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని కోసం 400 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం. ఇంకా గతేడాది హార్డ్‌వేర్ వ్యాపారం నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కిందటి ఏడాది చెన్నైలో 6.5 ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసింది.

# భారీగా పెరిగిన ఇళ్ల ధరలు..

రియల్ ఎస్టేట్ సెగ్మెంట్‌లో హైదరాబాద్ మహానగరం దూసుకెళ్తోంది. దిగ్గజ మెట్రో నగరాలతో పోటీపడుతుండటమే కాదు.. వాటికి మించిన డిమాండ్ ఇక్కడ ఉండటం గమనార్హం. ఇక ఇళ్ల ధరల విషయానికి వస్తే లో హైదరాబాద్‌లోనే రేట్లు భారీగా పెరగడం విశేషం. ముంబై, బెంగళూరు వంటివి కూడా మన వెనుకే ఉన్నాయి.

భారత్‌లో ప్రస్తుతం ఇళ్లకు డిమాండ్ బలంగా కొనసాగుతోంది. ఇది ధరలకు మద్దతిస్తోంది. అంటే ఇళ్ల ధరలు పెరుగుకుంటూ పోతూనే ఉన్నాయి. ఇక్కడ విశేషం ఏంటంటే.. హైదరాబాద్ నగరంలోనే ఇతర సిటీలతో పోలిస్తే ధరలు ఎక్కువగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో చూసుకుంటే గనుక దేశంలోని 8 ప్రధాన నగరాల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. ఇళ్ల ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఈ మేరకు క్రెడాయ్, కొలియర్స్, లియాసెస్ ఫొరాస్ జాయింట్ రిపోర్ట్‌లో వెల్లడైంది. అయితే ఇతర ప్రధాన నగరాలతో చూస్తే భాగ్యనగరంలోనే రేట్లు ఎక్కువగా పెరగడం గమనార్హం. అన్నింట్లో చూసుకుంటే గనుక హైదరాబాద్ మార్కెట్లోనే కిందటేడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ధరలు పెరిగాయి. ఇక్కడ ఇప్పుడు చదరపు అడుగుకు రూ. 11,040 పలుకుతుండటం విశేషం. ఇదే బెంగళూరులో చూసుకుంటే 18 శాతం మేర పెరిగాయి. ఇక్కడ ప్రస్తుతం చదరపు అడుగు ధర రూ. 9471గా ఉంది. పుణెలో జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో 12 శాతం పెరిగిన ఇళ్ల ధరలు.. చదరపు అడుగుకు రూ. 9014గా ఉంది. అహ్మదాబాద్‌లో 9 శాతం పెరిగింది. చదరపు అడుగు ధర రూ. 6613 కు చేరింది. ఇక చెన్నైలో 7 శాతం మేర ధరలు పెరిగి ప్రస్తుతం ఇక్కడ చదరపు అడుగు రేటు రూ. 7712 వద్ద ఉంది. దిల్లీ ప్రాంతంలో 12 శాతం ధరలు పెరగ్గా చదరపు అడుగుకు రూ. 8655 పలుకుతోంది. కోల్‌కతాలో ఇళ్ల ధరలు 12 శాతం ఎగబాకి రూ. 7406 వద్ద కొనసాగుతోంది. ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్‌లో కేవలం ఒక శాతం మాత్రమే ఇళ్ల ధరలు పెరిగాయి. అయినప్పటికీ ఇక్కడ చదరపు అడుగు ధర ఏకంగా రూ. 19,585 వద్ద ఉండటం గమనార్హం. '2023లో ఇళ్ల కొనుగోలుదారుల్లో సానుకూల సెంటిమెంట్ ఉంది. దీంతో హౌసింగ్ రిజిస్ట్రేషన్లు పెరిగిన నేపథ్యంలో.. పరోక్షంగా ఇళ్ల ధరలు పెరిగేందుకు దారితీసింది.' అని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ చెప్పుకొచ్చారు. భారత్‌లోని 8 ప్రధాన పట్టణాల్లో ఇళ్ల ధరలు 10 శాతం పెరగడం.. పోటీతో కూడిన అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ను ప్రతిఫలిస్తోందని కొలియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ చెప్పారు.



# ఐసీఐసీఐ బ్యాంక్ కీలక ప్రకటన..

ప్రైవేట్ రంగానికి చెందిన రెండో అతిపెద్ద బ్యాంక్.. ఐసీఐసీఐ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. రూపే క్రెడిట్ కార్డుల్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో డిజిటల్ పేమెంట్స్ ఎక్కువైన సంగతి తెలిసిందే. ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే గతంలో ఈ యూపీఐ యాప్స్‌కు బ్యాంక్ అకౌంట్లు మాత్రమే యాడ్ చేసుకునేందుకు వెసులుబాటు ఉండేది. ఇప్పుడు క్రెడిట్ కార్డులు కూడా లింక్ చేసుకునే ఆప్షన్ వచ్చింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు.. ఆయా అప్లికేషన్లకు తమ క్రెడిట్ కార్డుల్ని లింక్ చేసేందుకు అనుమతి ఇవ్వగా.. ఇప్పుడు మరో దిగ్గజ బ్యాంక్ ఐసీఐసీఐ కూడా అదే బాటలో పయనించింది. తమ కస్టమర్లకు డిజిటల్ పేమెంట్స్‌ను మరింత చేరువ చేసే ఉద్దేశంతో.. తన రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నామని స్పష్టం చేసింది.




ఈ ఇంటిగ్రేషన్.. ఐసీఐసీఐ బ్యాంకు కస్టమర్లకు తమ రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు అనుసంధానం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇకపై కస్టమర్లు.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా ఆయా క్రెడిట్ కార్డులతో యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉంటుంది. ఈ రూపే కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు లింక్ చేయడం ద్వారా.. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినా.. భోజనం చేసినా, వాహనాలకు ఇంధనం కొట్టించినా లేదా బిల్స్ చెల్లించినా.. ఐసీఐసీఐ బ్యాంక్ రూపే క్రెడిట్ కార్డ్ హోల్డర్లు ఇప్పుడు యూపీఐ ట్రాన్సాక్షన్ల సౌలభ్యం, సెక్యూరిటీని ఆస్వాదించవచ్చు. దీనికి అదనంగా వినియోగదారులు.. ఆఫ్‌లైన్‌లో పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్లలో కూడా సులభంగానే పేమెంట్స్ చేయొచ్చు. ఇకపై ఈ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు చేసే వినియోగదారులు.. వారి ఖర్చులపై రివార్డు పాయింట్లను పొందొచ్చు. పలు ట్రాన్సాక్షన్లకు రూపే క్రెడిట్ కార్డుల్ని ఉపయోగించే కస్టమర్లకు ఇది అడిషనల్ బెనిఫిట్‌గా మారుతుంది. రివార్డ్ పాయింట్లను పలు ప్రయోజనాల కోసం రిడీమ్ చేసుకోవచ్చు.

# స్థానిక ఎన్నికల తర్వాత బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్ ఎవరు అనేది స్పష్టం


**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు టిడిపి ఇన్చార్జ్ నియామక వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది ఇన్చార్జిగా ఎవరిని నియమిస్తారు అనే దానిపై కడప జిల్లాలో చర్చ జరుగుతుంది స్థానిక ఎన్నికల తరువాత బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిను నియమిస్తారని పార్టీ వర్గాల సమాచారం ఇప్పటికే డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది ఉమ్మడి కడప జిల్లాకు చెందిన కొందరు టిడిపి ముఖ్య నాయకులు సూర్యనారాయణ రెడ్డికి మద్దతుగా నిలిచారు అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూర్యనారాయణ రెడ్డి ఇంచార్జ్ పగ్గాలు ఇచ్చే యోచనలో ఉన్నట్లు సమాచారం బద్వేలు అసెంబ్లీ రిజర్వు అయిన తరువాత జరిగిన ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయం సాధించలేదు

ఇలాంటి పరిస్థితుల్లో బద్వేలు అసెంబ్లీలో పార్టీ బలోపేతం పార్టీ గెలుపు కోసం ఇంచార్జి మార్పు తప్పదని తెలుగుదేశం పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం కాగా నారా లోకేష్ బద్వేలు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు అసెంబ్లీలో టిడిపి విజయం సాధించాలని బహిరంగ సభలో మరి మరి చెప్పారు కానీ విజయం సాధించలేదు జరిగిన ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఒక్కసారి కూడా విజయం సాధించలేదు తెలుగుదేశం పార్టీ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి కాగా మరో వైపు ప్రస్తుత బద్వేలు టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి పగ్గాలు చెజారి పోకుండా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామన్నారాయణ రెడ్డి తన మామ కావడం ఆయనకు కలిసి వచ్చే అవకాశంగా చెప్పవచ్చు కాగా బద్వేలు నియోజకవర్గంలో గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేదు ఇప్పుడు బద్వేలు నియోజకవర్గం వైసీపీకి కంచుకోటగా మారింది ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బద్వేలు అసెంబ్లీపై ప్రత్యేక దృష్టిపెట్టారు ఇంచార్జ్ మార్పు తప్పదని తెలుగుదేశం పార్టీ వర్గాలు చెబుతున్నాయి అయితే దివంగత మంత్రి బిజీ వేముల వీరారెడ్డి కుటుంబం నుంచి ఇంచార్జ్ పగ్గాలు లాకున్నట్లు కాకుండా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించింది అందులో భాగంగా బద్వేలు నియోజకవర్గానికి చెందిన కడప డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని తెరపైకి తీసుకువచ్చారు



సూర్యనారాయణ రెడ్డికి మద్దతుగా ఉమ్మడి కడప జిల్లాలోని పలువురు కూటమి ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి వద్ద చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం అదేవిధంగా ప్రస్తుత నియోజకవర్గ సమన్వయకర్తగా కొనసాగుతున్న దివంగత మంత్రి వీరారెడ్డి మనవడు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డిని ఎంపిక చేసి అభిప్రాయ సేకరణ చేస్తుంది గత పది రోజులుగా సర్వే జరుగుతుంది సర్వే నివేదిక ఇప్పటికే ముఖ్యమంత్రి వద్దకు చేరినట్లు తెలిసింది దీంతో ఒక్కసారిగా బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో చర్చ మొదలైంది సమన్వయకర్తగా ఉన్న రితేష్ రెడ్డికి ప్రమోషన్ ఇస్తారా ? లేక సూర్యనారాయణ రెడ్డి కి ఇన్చార్జిగా నియమిస్తారా? అనే విషయం స్పష్టం కావడం లేదు కాగా సూర్యనారాయణ రెడ్డి అంది వస్తున్న ఇంచార్జి పదవిని వదులుకునేందుకు సిద్ధంగా లేరు అధిష్టానం ఆదేశిస్తే ఇంచార్జ్ తీసుకుంటామని ఇప్పటికే సూర్యనారాయణ రెడ్డి చెప్పడం జరిగింది ఇప్పటికే ఆయనకు మద్దతుగా చిత్తూరు జిల్లా టిడిపి ముఖ్య నాయకులు రంగంలోకి దిగారు ఒక మహిళ మంత్రి సూర్యనారాయణరెడ్డికి



రాయలసీమ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వారు ప్రచురించిన కాలమాన పట్టిక ఎంతో సుందరంగా ఉందంటూ కర్నూలు జిల్లా సంయుక్త కలెక్టర్ నేడు తన చాంబర్లో ఆ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఆయనతోపాటు రాయలసీమ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ కూడా ఉన్నారు

# ఇతరులు, మిగులు భూమి, అన్ క్లెయిమ్డ్ భూమి అంశాలపై ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**కర్నూలు, జనవరి 20: ఉదయం న్యూస్**

ఇతరులు, మిగులు భూమి, అన్ క్లెయిమ్డ్ భూమి అంశాలపై ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అలాగే రీ సర్వే ప్రక్రియ ఎటువంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు..మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, ఆరచవతీతీచస్ డిటి ల కు మిగులు భూమి, క్లెయిమ్ చేయని భూమి తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతరులు, మిగులు భూమి, అన్ క్లెయిమ్డ్ భూమి అంశాలపై సిసిఎలచవతీతీచ జారీ చేసిన నిబంధనలు పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్?ల ద్వారా వచ్చిన దరఖాస్తులలో ఎక్స్?టెన్షన్ వేరియేషన్, డాటెడ్ భూములు, ఇతర సమస్యలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు అన్నిటినీ వచ్చే కలెక్టర్ కాన్ఫరెన్స్ లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించాల్సిన సమస్యలను అక్కడికి వెళ్లి వెరిఫై చేసి పరిష్కరించాలన్నారు...పెండింగ్ లో ఉన్న మ్యూటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎసచవతీతీచలచవతీతీచ వెళ్లకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని



కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. ఇప్పటి నుండి ప్రతి మంగళవారం రెవెన్యూ పురోగతి, రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత సమావేశాల్లో మండల, డివిజన్ స్థాయి పెండింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు... అన్ క్లెయిమ్డ్ భూముల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలన్నారు.. క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించి, రైతుల అనుభవం, సమర్పించిన డాక్యుమెంట్లు, ఆధారాలు, ఆర్.ఓ.ఆర్, ఈ.సి వంటి అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. జాయింట్ ఎల్.పి.యం సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, రీ--సర్వే పూర్తయిన గ్రామాలలో ఫైనల్ డీఎలచవతీతీచర్ పెండింగ్? ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. రెవెన్యూ వ్యవస్థలో ప్రతి అంశం రైతులకు న్యాయం చేకూరేలా, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రీ సర్వే లో విస్తీర్ణం సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. రీ సర్వే లో విస్తీర్ణంకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేసిందని, సర్క్యులర్ లో ఉన్న అంశాలను చదివి, నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ నందవరం, ఎమ్మిగనూరు మండలలో పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో పట్టా భూములు ఇనామ్ భూములుగా నమోదు అయిన కేసులను గుర్తించి వాటిని 15 రోజుల్లో లోపల సుమోటో కరెక్షన్ ద్వారా పరిష్కరించాలని జేసీ ఆదేశించారు.సమావేశంలో డిఆరచవతీతీచ సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్ కుమార్, అన్ని మండలాల తహసిల్దార్ లు, సర్వేయర్ లు, డిప్యూటీ తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు..

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి:




**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పోలీసు కవాతు మైదానంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్టేజీ, పార్కింగ్?, విద్యుత్?, అలంకరణ, సౌండ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్, ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, చిన్నారులు ఎక్కువ సంఖ్యలో వేడుకలకు హాజరయ్యేలా చూడాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. 108, 102, బాల రక్షక్, సఖి వాహనాలను ప్రదర్శనలో ఉంచాలన్నారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఉత్తమ సేవలు అందించిన సిబ్బంది పేర్లను పరిశీలించి నివేదికలు పంపాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవ వేడుకలకు పోలీస్ కవాతు మైదానంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పోలీస్ బందోబస్తు తో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

# అమ్మో ఎక్కాల పుస్తకం.!

**డిజె ఎఫ్ (డబ్ల్యూ) నేషనల్ వైస్ ప్రెసిడెంట్ . వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఎవరు కనిపెట్టారో కాని చిన్నతనంలో నూటికి కనీసం 70 మంది పిల్లల్ని భయపెట్టేది ఈ పుస్తకం. ప్రతీ పుస్తకానికీ గైడ్లు వున్నాయి. కానీ దీనికి లేవు. అలా అంకెలు నేర్చుకుని ఒకటో తరగతి నించి రెండో తరగతిలోకి అడుగు పెట్టామో లేదో ఈ పుస్తకం పుస్తకాల సంచీలోకి చేరిపోయేది. అందులో పట్టుమని 10 పేజీలు లేకపోయినా లావుపాటి తెలుగు,సామాన్య శాస్త్రము, సాంఘిక శాస్త్రము లాంటి పుస్తకాల కంటే ఎక్కువ భయపెట్టేది.

ఈ ఏడాది పుస్తకాలు అన్ని మారి పోయాయి. కొత్త పుస్తకాలు కొనండి అని ఇంట్లో గొడవ పెడితే అన్ని కొనేవారు కాని, ఎక్కాల పుస్తకం మాత్రం కొనేవారు కాదు. ఏ అక్కో, అన్నో వాడేసి చినిగిపోయి వున్న పుస్తకం వాడుకోమనే వారు. ఎందుకంటే ఎక్కాల పుస్తకం ఏమీ మారదు కదా అనేవారు. ఇదొక యునివర్సల్ పుస్తకం. ఏ రాష్ట్రంలో ఐనా, ఏ దేశంలో ఐనా ఏ ఖండంలోనైనా రెండు రెళ్లు నాలుగే ఒక్క తెలుగు సినిమాలో తప్ప. అక్కడ మాత్రం రెండు రెళ్లు ఆరు.

అందరికీ బై డిఫాల్ట్ ఒకటో ఎక్కం వచ్చేస్తుంది కదా.. రెండో తరగతిలో రెండో ఎక్కంతో మొదలయ్యేవి పాట్లు. రెండు ఒకట్లు రెండు, రెండు రెండు నాలుగు, రెండు మూళ్ళు ఆరు..అంటూ ఒక ప్రత్యేక రాగం లో మాస్టారు పాడితే మనం కూడా అనాలి అన్న మాట. వేదాలు నేర్చుకునే వాళ్ళు కూడా అంత చక్కగా ఒకే రాగంలో మంత్రాలు చదవలేరన్నట్లుగా సాగేది ఆ రాగం. ఈ ఎక్కాల రాగాన్ని కర్ణాటక సంగీతంలో ఎందుకు చేర్చలేదో ఇప్పటికీ అర్థం కాదు. దీని గొప్పతనం ఏమిటంటే ఈ రాగంలో పాడితేనే ఎక్కం సరిగ్గా వచ్చేది. కాని దాని శృతి, రాగం, తాళం ఏమాత్రం మార్చినా ఆ ఎక్కం నోటికి వచ్చేది కాదు. అసలు అది బుర్రలోకి అంత సులభంగా ఎక్కదు కాబట్టే దానికి "ఎక్కము" అనే పేరు వచ్చి ఉంటుంది.

అసలు ఎక్కాలు అంటే గుణ కారాలేనని తెలియడానికి ఓ రెండు మూడు ఏళ్లు పట్టేది. అసలు ఇవి ఎందుకు కంఠతా పట్టాలి మాస్టారూ అని అడిగితే, పెద్దయ్యాక ఉపయోగిస్తాయిరా,అనే సమాధానం వచ్చేది.

ఇరవై ఇరవైలు దాకా కంఠస్థ పడితే కాని పై క్లాస్ కి పంపము అని ప్రతీ క్లాస్ లోనూ అందరికీ ఓ మాస్ వార్నింగ్ లాంటిది ఇచ్చేవారు. ప్రతీ ఎక్కం ఇరవై దాకానే ఎందుకుంటుంది, అలాగే పుస్తకంలో 20వ ఎక్కం దాకానే ఎందుకుంటుంది అన్నది అప్పట్లో అంతుచిక్కని ప్రశ్న. బహుశా మన సామర్థ్యం ఇరవైల దాకానే అని వాళ్ళు నిర్ధారించుకుని వుంటారు.



ఏ పనికైనా వాయిదా పద్ధతి ఉన్నట్లు రెండో క్లాస్ లో పది పదుల దాకా చాలు అనేవారు. ఒక్కో క్లాసు పెరిగే కొద్దీ పన్నెడు పన్నెడులు, పదహారు పదహార్లు, చివరికి ఇరవై ఇరవైలు దాకా సాగేది. ఎక్కాలు అప్పజెప్పే సమయంలో అందరికీ గుండెలు దడ దడ లాడేవి. అప్పటి దాకా చదివినదే అయినా మాస్టారి దగ్గరకి వచ్చే సరికి ఆరు ఆర్లు కాస్తా నలభై రెండు అయిపోయేది. ఓ రెండు బెత్తం దెబ్బలు కొట్టి మళ్ళీ మొట్ట మొదటి నుంచి చదివి అప్పజెప్పు అని లైన్ లో చివరికి పంపించే వారు.

నెక్స్ట్ స్టేజ్ లో కూడా ఎక్కాలు మోసం చేసేవి. అన్నీ చక్కగా అప్పచెప్తూ ఆరార్లు ముప్పై ఆరు అని చెప్పగానే మాస్టారు కోపంగా ముప్పై ఆరా? అని గద్దించే సరికి సెల్ఫ్ డౌట్ వచ్చి నలభై రెండు అనడం, రెండు దెబ్బలు తినడం, మళ్ళీ లైన్ లో చివరికి వెళ్ళడం నిమిషాల్లో జరిగిపోయేది.

అప్పట్లో వీడియోలు లేవు కానీ ఈ ఎక్కాల క్లాస్ వీడియో తీస్తే ఒక హారర్ రీల్ గా వైరల్ అయిపోయేది. చేతులు దండకట్టి శూన్యంలోకి చూస్తూ మధ్య మధ్య మాస్టారి బెత్తం వైపు బెరుకు చూపులు చూస్తూ అప్పజెప్తుంటే భలే వుండేది. ఇక ఆడ పిల్లలైతే రాగం బ్రేక్ అయిపోయి ఏడెనిమిదులు.. ఏడెనిమిదులు.. ఏడెనిమిదులు..అంటూ కళ్ళు ఆకాశం వైపు పెట్టి దైవ సహాయానికై అర్థించేవాళ్ళు. దేవుడు మాత్రం సహాయం మాట అటుంచి రెండు చిన్న బెత్తం దెబ్బలు మాస్టారి ద్వారా ప్రసాదించేవాడు.

ప్రతీ క్లాస్ లోనూ ఒకరిద్దరు ఐన్స్టీన్ లు వుంటారు కదా. వాళ్ళు ఎప్పుడు కంఠస్థ పడతారో తెలిసేదికాదు గాని టక టకా అప్పజెప్పేసే వాళ్ళు. ప్రపంచాన్ని జయించినంత గర్వంతో మిగతా వాళ్ళ వైపు జాలిగా చూస్తుండేవారు. మనకి వాళ్లు మండిపోతున్నా ఏమీ చెయ్యలేని నిస్సహాయత..

సరే, రాగాన్ని ప్రాక్టీస్ చేసో, కొండ గుర్తులు పెట్టుకునో, బండగా బట్టీ పట్టో మొత్తానికి ఇరవై ఇరవైల దాకా అప్పజెప్పామనుకోండి, వెంటనే మాస్టారు రూల్స్ మార్చేసేవారు. ఈసారి తలక్రిందుగా అప్పజెప్పాలి అనే వారు. అంటే ఇరవై ఇరవైలు నాలుగొందలు నించి రెండు ఒకట్ల రెండు దాకా అన్న మాట. పట్టుదలగా అదీ సాధిస్తే ఈ సారి రాండమ్ గా అడిగే వారు. పదమూడు పదిహేళ్లెంత అనో, పద్దెనిమిది పదమూళ్లెంత అనో ఆడగ్గానే మనసులో రాగం పాడుకోడానికి టైమ్ పట్టేది.

స్కూల్లో మాష్టర్లే కాదు, ఇంటి వచ్చిన చుట్టాలు,పక్కాలు కూడా కనబడితే చాలు ఎన్నో క్లాస్ రా నువ్వు ఎన్ని ఎక్కాలు వచ్చు, పన్నెడు పద్నాలుగులు ఎంత, లాంటి ప్రశ్నలతో వేధించే వాళ్ళు. అందుకే వాళ్ళని తప్పించుకుని తిరగవలసి వచ్చేది.

ఈ ఎక్కాల పుస్తకంలో ఎక్కాలే కాక ఇంకా ఎన్నో ఉండేవి. అవి చాలా ఇంటరెస్టింగ్ గా ఉండేవి. ప్రతీ పేజీలోనూ క్రింద ఒక మంచి సుభాషితమో, సామెతో, వేమన పద్యమో వుండేది. అవన్నీ చక్కగా కంఠతా వచ్చేసేవి. చివరి పేజీలలో అన్ని భాషల లోనూ తెలుగు వారాల పేర్లు,నెలల పేర్లు,ఋతువులు,తిథులు,నక్షత్రాల పేర్లు వుండేవి. తెలుగుతో పాటు తమిళ, హిందీ భాషలలో కూడా ఉండేవి. భాను వారము, ఇందు వారము..చిత్తి, వయ్యాశీ.. ఇలాగ. నిజానికి తెలుగు రాష్ట్రాలలో పల్లెటూళ్ళలో ఉండే వారికి దేశంలో తెలుగుతో బాటు వేరే భాషలు కూడా ఉంటాయని మొదటి సారి పరిచయం చేసేది ఈ ఎక్కాల పుస్తకమే. అవి చదివేసిన విద్యార్థులు బహుభాషా కోవిదుల్లా ఫీలైపోయేవారు.

మొత్తానికి ఈ ఎక్కాల పుస్తకం ఒక మైక్రో బాలశిక్షలా పనిచేసేది. ఇది చదివి నందువల్లే అప్పటి పిల్లలకి తెలుగు నెలలు, తిథుల పేర్లు తెలిసేవి. ఇప్పటి బాలలని ఎవరిని అడిగినా ఇవి సరిగ్గా చెప్పలేరని బల్ల గుద్ది మరీ చెప్పవచ్చు. కావాలంటే మీరే టెస్ట్ చేసుకోండి..

ఇంతటి ఘన చరిత్ర వున్న ఎక్కాల పుస్తకం ఈనాటి కాలిక్యులేటర్లు, అబాకస్ లు, టాబ్లెట్ ల ధాటికి తట్టుకోలేక మాయమైపోతోంది. దానితో పాటే మన పిల్లలకి తెలుగు సంస్కృతిని చిన్నతనం నించీ నేర్పే అవకాశం కూడా మృగ్యమై పోతోంది. ఐ మిస్ యు- ఎక్కాల పుస్తకం!

ఇది చదివిన తర్వాత మీరు కూడా మిస్సవుతున్నారు కదూ? వెంటనే బజారుకెళ్ళి ఓ ఎక్కాల పుస్తకం కొనుక్కుని ఇరవై ఇరవైల దాకా తలక్రిందుగా కంఠస్థం చేయండి.. డిజె ఎఫ్ (డబ్ల్యు) నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఐ=. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.




# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి.

**పాణ్యం నియోజకవర్గం ఎన్నికల అధికారి/ జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



కర్నూలు, జనవరి 20:- పాణ్యం నియోజకవర్గం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని పాణ్యం నియోజకవర్గం ఎన్నికల అధికారి/జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రూరల్ మండలాలలో ఓటర్ల మ్యాపింగ్ పురోగతి బాగా వచ్చిందని, అర్బన్ వార్డు లలో కూడా ఓటర్ల మ్యాపింగ్ లో పురోగతి తీసుకొని వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా బూత్ స్థాయి అధికారులందరూ ఇంటి ఇంటికీ వెళ్లి 18 సంవత్సరాలు నిండిన వారందరితో ఫార్మ్ 6 దరఖాస్తు అప్లై చేయించి వారికి ఓటు హక్కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఒకవేళ ఎవరైనా మరణించినట్లయితే సంబంధిత వారి యొక్క డెత్ సర్టిఫికెట్ తీసుకొని, ఒకవేళ డెత్ సర్టిఫికెట్ లేనట్లయితే చుట్టు ప్రక్కల వారి పంచనామ తీసుకొని ఫామ్ 7 ద్వారా ఓటును తొలగించాలన్నారు.. పేరు దిద్దుబాటు, చిరునామా మార్పు తదితర లాంటివి ఫామ్ 8 ద్వారా ఎటువంటి తప్పిదాలు జరగకుండా సక్రమంగా చేయాలన్నారు..సమావేశంలో గడివేముల తహసిల్దార్ వెంకట రమణ, పాణ్యం తహసిల్దార్ నవీన్ రెడ్డి, పాణ్యం ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, టిడిపి పార్టీ తరుపున నాగేశ్వర్ రెడ్డి ,వైఎసర్సిపి పార్టీ తరపున సురేష్, సిపిఎం పార్టీ తరుపున రామకృష్ణ , బిజెపి పార్టీ తరుపున రామ్మోహన్ రెడ్డి ,జనసేన పార్టీ తరుపున మంజునాథ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరుపున రజాక్ వలి తదితరులు పాల్గొన్నారు.




# రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు

మన శంకరవరప్రసాద్ గారు టాలీవుడ్‌లో సంక్రాంతి సీజన్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్న సినిమాగా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పండగకు విడుదలై థియేటర్లలో జోరుగా సాగుతోంది. ప్రమోషన్ల దశ నుంచే భారీ అంచనాలు ఏర్పడగా, విడుదల తర్వాత ఆ అంచనాలను వసూళ్ల రూపంలో నిజం చేస్తోంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు తరలిరావడంతో అన్ని ప్రాంతాల్లోనూ షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. వీకెండ్ కావడంతో కలెక్షన్లు మరింత ఊపందుకున్నాయి. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌లోనూ ఈ సినిమానే ముందంజలో ఉంది. బుక్‌మైషో వేదికగా ఇప్పటివరకు దాదాపు 2.5 మిలియన్ల టికెట్లు అమ్ముడవడం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనం.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా తొలి రోజే భారీ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. ఆ తర్వాత రోజురోజుకీ వసూళ్లు పెరుగుతూ మూడో రోజుకు రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను, నాలుగో రోజుకు రూ.200 కోట్ల క్లబ్‌ను దాటింది. తాజాగా ఐదు రోజుల కలెక్షన్లను మేకర్స్ అధికారికంగా ప్రకటించగా, ప్రపంచవ్యాప్తంగా రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు వెల్లడించారు. ఇది ఒక ప్రాంతీయ సినిమాకు ఆల్‌టైమ్ రికార్డు అని పేర్కొంటూ స్పెషల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేశారు.నిర్మాతల ప్రకటనలో 'ప్రతి మార్కెట్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు' డామినేషన్ కొనసాగుతోంది. మెగా సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.226 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. ఇది రీజినల్ సినిమా చరిత్రలో అరుదైన ఘట్టం' అని పేర్కొన్నారు. వీకెండ్ మొత్తం సినిమా ట్రెండ్ కొనసాగుతుందని కూడా వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ చిత్రంలో చిరంజీవికి జోడీగా నయనతార నటించగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించారు. వీటీవీ గణెశిష్, యూట్యూబర్ నందన తదితరులు ముఖ్య




# మరో భిన్నమైన కథతో ధనుష్..కర మూవీ

రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పరిమితం కాకుండా, ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న తమిళ స్టార్ ధనుష్ మరోసారి వార్తల్లో నిలిచారు. కథల ఎంపికలో తనకంటూ ప్రత్యేకమైన స్టైల్‌ను కొనసాగిస్తున్న ధనుష్, గత ఏడాది మూడు భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించాడు.గత ఏడాది తెలుగులో 'కుబేరా', తమిళంలో 'ఇడ్లీ కడాయ్', హిందీలో 'తేరే ఇష్క్ మేన్' చిత్రాల్లో నటించిన ధనుష్, ఈ మూడింటిలో 'ఇడ్లీ కడాయ్' మినహా మిగిలిన రెండు సినిమాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందుకున్నాడు. ఈ విజయాలతో మరోసారి తన మార్కెట్‌ను మరింత పెంచుకున్న ఈ హీరో, ఇప్పుడు మరో సరికొత్త పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఆ సినిమానే 'కర'. 'పోర్ తోజిల్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తాజాగా సంక్రాంతి కానుకగా మేకర్స్ టైటిల్‌తో పాటు టీజర్‌ను విడుదల చేశారు. విడుదలైన టీజర్ ఒక్కసారిగా సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ధనుష్ ఇప్పటివరకు చేయని కొత్త రోల్‌లో కనిపించనున్నాడని టీజర్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. మట్టి వాసనతో కూడిన కథనం, పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో ధనుష్ కనిపించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది.




# హిట్టు కొట్టి చూపించా



వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా: శర్వానంద్'నారీ నారీ నడుమ మురారి'తో చెప్పి మరీ హిట్టు కొట్టాన'ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు. నేను చాలా రోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శకుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా 'చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ'ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు.

# యుఫోరియా అందరికీ కనెక్ట్ అవుతుంది

ట్రైలర్ విడుదలలో దర్శకుడు గుణశేఖర్ 'యుఫోరియా'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది . ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు. యుఫోరియా'కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసిందని అన్నారు. ఇందులో ఎంతో కీలకమైన మరో పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ చెప్పగానే వద్దు అన్నాను. ఎందుకంటే భూమికను తల్లి పాత్రలో చూడడం నాకు ఇష్టం లేదు. తను ఎప్పటికీ నాకు ఒక్కడు'లో స్వప్నగానే కనిపిస్తుంది. కానీ, ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తుందనిపించింది. వెళ్లి అడగ్గానే కొడుతుందేమో అనుకున్నా.. స్క్రిప్ట్ చదివి ఓకే చేసింది. కొందరు నటీమణులు కేవలం గ్లామర్ పాత్రలే చేస్తామంటున్నారు.

భూమిక ఈ సినిమాలో 17 ఏళ్ల అబ్బాయికి అమ్మగా నటించి వాటిని బ్రేక్ చేసింది. 'యుఫోరియా' రిలీజ్ అయిన తర్వాత ఆమె కచ్చితంగా ప్రశంసలు అందుకుంటుంది. అంటూ గుణశేఖర్ ప్రశంసలు కురిపించారు.





# చేతులు మారిన మద్రాస్ ఎన్టీఆర్ ఇల్లు

## కొత్తగా తీర్చిదిద్దుతున్న చదలవాడ సోదరులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటుడు, దివంగత ఎన్.టి.రామారావు నివసించిన చెన్నైలోని ఇల్లు నందమూరి సోదరుల నుంచి చదలవాడ సోఓదరుల చేతుల్లోకి వెళ్లింది. దానిని అమ్మేయడంతో ఇప్పుడు వారు పూర్వపుశోభ తీసుకొచ్చే దిశగా పునరుద్ధరణ పనులు చేపట్టారు. జరుగుతున్నాయి. ఇవి పూర్తయిన తర్వాత ప్రజలు సందర్శించడానికి అనుమతించనున్నారు. నేడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఇంటికి సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. చెన్నై త్యాగరాయనగర్‌లోని బజుల్లా రోడ్డులో సుమారు వెయ్యి గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటిని 1953లో ఎన్టీఆర్ తన సతీమణి బసవతారకం పేరిట కొనుగోలు చేశారు. ఈ ఇల్లు ఆయనకు ఎంతో కలిసి వచ్చిందని చెబుతారు. కొన్నేళ్లకు కళా విహీనంగా మారిన ఆ ఇంటికి పూర్వపు వైభవం తీసుకొచ్చేందుకు పలువురు అభిమానులు ప్రయత్నించినా సుమారు 30 మంది వారసులు ఉండటంతో ఆ ప్రయత్నాలు కొలిక్కిరాలేదు. ప్రస్తుతం ఆ ఇంటిని తాము కొనుగోలు చేసినట్లు నందమూరి కుటుంబానికి సన్నిహితులు, బంధువులైన చదలవాడ సోదరులు తిరుపతిరావు, శ్రీనివాసరావు వెల్లడించారు. ఆ ఇంటికి మరమ్మతు పనులు ప్రారంభించారు. నిర్మాణశైలిని మార్చకుండా తీర్చిదిద్దుతున్నారు. ఇంటి ముందు ఉన్న ఫ్లైవర్ పైనుంచి వెళ్లేవారు చూసినా కనిపించేలా ఇంటి ప్రధాన ద్వారం పైన 'శ్రీకృష్ణపాండవీయం' చిత్రంలో సుయోధనుడి పాత్రలో కనిపించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ఎన్టీఆర్ ఇంటిని చూసి ఆనందించేలా ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇటీవల చదలవాడ శ్రీనివాసరావు వెల్లడించారు. ఎన్టీఆర్ నివాసం అప్పట్లో అభిమానులతో కళకళలాడేది. పలువురు అభిమానులు మద్రాస్‌కు చేరుకుని తమ అభిమాన నటుడు ఎన్టీఆర్‌ను కనులారా చూసి ఆనందించేవారు. తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలడం, ఎన్టీఆర్ కుటుంబం చెన్నైను వీడటం వంటి కారణాలతో ఆ ఇంటిని పట్టించుకునేవారు లేకపోయారు.




# ప్రభాస్ స్పిరిట్‌కు డేట్ ఫిక్స్

## 2027 మార్చి5న విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్,సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి, గత కొన్ని రోజులుగా ఈ చిత్రం 2027 సంక్రాంతి బరిలో నిలుస్తుందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీపై చిత్ర యూనిట్ క్లారిటీనిస్తూ ఒక కీలక ప్రకటన చేసింది, అందరూ ఊహించినట్లుగా సంక్రాంతికి కాకుండా, ఈ చిత్రం 2027, మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సంక్రాంతి రేసు నుండి తప్పుకున్నప్పటికీ, మార్చి 5న విడుదల కావడం వల్ల ఈ సినిమాకు లాంగ్ సమ్మర్ సీజన్ ప్లస్ పాయింట్‌గా మారనుంది, పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాస్ కనిపించనున్న ఈ సినిమా కోసం సందీప్ రెడ్డి వంగా ఒక విభిన్నమైన, రా యాక్షన్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ తన కెరీర్లో మొదటిసారిగా ఒక సీరియస్ ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ప్రభాస్ సరసన తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో మెరవనున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత వంగా తీస్తున్న సినిమా కావడంతో వరల్డ్ వైడ్ మార్కెట్ ఈ చిత్రంపై కన్నేసింది, అధికారిక విడుదల తేదీ

వెల్లడి కావడంతో ప్రభాస్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన 'సౌండ్ స్టోరీ' టీజర్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చింది, ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.